నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

బుధవారం 28 జూన్ 2023

తుల్జా భవాని ఆలయంలో ఎమ్మెల్యేల పూజలు



నవతెలంగాణ - వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ సిఎం కేసీఆర్ మహారాష్ట్ర పర్యటనలో భాగంగా మంగళవారం తుల్జా భవాని ఆలయంలో చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేష్, నన్నపునేని నరేందర్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అయ్యో పాపం పసిపాప...

మురికి కాలువలో మృతదేహం లభ్యం



నవతెలంగాణ-భీమదేవరపల్లి

మురికి కాలువలో మృతిచెంది ఉన్న పసిపాపను గుర్తించిన సంఘటన భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో జరిగింది. ముల్కనూర్ ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం... ముల్కనూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సమీపంలోని మురికి కాలువలో పాప మృతదేహం పడవేసి ఉన్నదని గ్రామస్తులు సమాచారం ఇచ్చారు. వెళ్లి పరిశీలింగా మృతి చెందిన పసిపాపగా గుర్తించారు. పాప వయసు దాదాపు ఐదు నెలలు ఉండొచ్చని అన్నారు. పాప మతదేహాన్ని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కార్పొరేట్ విద్యకు ధీటుగా ఒంటిమామిడిపల్లి బడి



అద్భుత ఫలితాలు సాధిస్తున్న వైనం..

నవతెలగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

విద్యారంగంలో కార్పొరేట్ సంస్థలు పెత్తనం చేస్తున్న తరుణంలో హన్మకొండ జిల్లాలోని ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కార్పొరేట్ విద్యకు ధీటుగా పేద పిల్లలకు విద్యనందిస్తుండడం విశేషం. కార్పొరేట్ బడుల తాకిడికి మూతపడ్డ ప్రాథమికోన్నత పాఠశాలను గ్రామస్తులు ఐక్యంగా చర్చించుకొని తెరిపించుకొని ఈనాడు దాన్ని ఉన్నత పాఠశాలగా తీర్చిదిద్దడం, ఈ పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించడం, జాతీయస్థాయి ఉపకార వేతనాలకు కూడా ఎంపికవడమే కాకుండా బాసర ఐఐఐటికి పలువురు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 'బడిబాట'కు ముందే 'మన ఊరు - మన బడి'కి ముందే ఈ గ్రామస్తులు కార్పొరేట్ విద్య ఎంత వ్యయమవుతుందో అర్థం చేసుకొని సమీపంలోని మూతపడ్డ పాఠశాలను తెరిపించుకొని మరీ నేడు ఉన్నతపాఠశాలగా చేసి అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్నారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఈ పాఠశాల సాయంత్రం 6 గంటల వరకు నడవడం గమనార్హం.

వరంగల్ నగరానికి అత్యంత సమీపంలో ఉన్న గ్రామం ఒంటిమామిడిపల్లి. ఈ గ్రామం హన్మకొండ జిల్లా ఐనవోలు మండలంలోనిది. నగరం సమీపంగా వుండడంతో తల్లిదండ్రులు కార్పొరేట్ బడులకు తమ పిల్లలను పంపడంతో గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల మూతపడింది. 2009లో మూతపడ్డ ఆ పాఠశాల 2014లో ఎలా తిరిగి ప్రారంభమైంది. ఎలా పాఠశాల అప్‌గ్రేడ్ అయ్యింది.. ఉన్నత పాఠశాలగా ఎలా రూపొందింది ? ఎలా అద్భుత ఫలితాలను సాధించిందో తెలుసుకుందాం..

వరంగల్ నగరానికి సమీపంలో ఉన్న గ్రామం కావడంతో కార్పొరేట్ పాఠశాలల ప్రభావంతో 2009లో మూతపడ్డ ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణం అసాంఘిక కార్యక్రమాలకు కేంద్రంగా మారింది. 2014లో గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ గ్రామంలో నీటి సంరక్షణపై ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఇదే సమావేశంలో ప్రాథమికోన్నత పాఠశాలను కూడా తిరిగి ప్రారంభించాలని గ్రామస్థులు నిర్ణయించారు. దీంతో గ్రామం నుండి ఎంత మంది పిల్లలు ప్రైవేటు పాఠశాలలకు వెళ్తున్నారో గుర్తించారు. వారు ప్రైవేటు పాఠశాలలకు చెల్లించే ఫీజులను సైతం లెక్కించారు. దీంతో ఏడాదికి రూ.40 లక్షలు చెల్లిస్తున్నట్లు గుర్తించారు. ప్రజాప్రతినిధుల సమక్షంలో తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించి ఈ విషయంపై చర్చించారు. ప్రైవేటు పాఠశాలలకు చెల్లించే ఫీజులలో 10 శాతం ప్రభుత్వ పాఠశాలకు విరాళంగా ఇచ్చి ప్రైవేటు ఉపాధ్యాయులతో విద్యాబోధన చేయించాలని నిర్ణయించారు. బడిఈడు పిల్లలు విధిగా ప్రభుత్వ పాఠశాలకు పంపాలని, లేనిపక్షంలో వారి ఇంటి మంచినీటి కనెక్షన్‌ను కట్ చేయాలని, రేషన్‌కార్డుతో, గ్రామపంచాయితీతో అందించే సేవలన్నీ నిలిపివేయాలని సమావేశం తీర్మానం చేసింది. విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ దృష్టికి విషయం తీసుకువెళ్లి 9 మంది ఉపాధ్యాయులను కేటాయించేలా చర్యలు తీసుకున్నారు.

పెరిగిన విద్యార్థులు

మొదటి సంవత్సరంలో 270 మందితో నర్సరీ నుండి 7వ తరగతి వరకు వున్న పాఠశాల విద్యార్థుల సంఖ్య 2009 నుండి ఇప్పటి వరకు ప్రతియేటా ఒక్కో తరగతి పెంచుకుంటూ 2015-16కు పదో తరగతి బ్యాచ్‌ను తయారు చేయడం జరిగింది. ఈ మొదటి బ్యాచ్ 100 శాతం ఉత్తీర్ణత సాధించడం గమనార్హం.

మెరిట్ స్కాలర్‌షిప్‌లు కైవసం..

ప్రతియేటా జాతీయ స్థాయిలో జరిగే స్కాలర్‌షిప్ పరీక్ష అయిన ఎన్ఎంఎంఎస్‌లో 2019-20లో ముగ్గురు, 2020-21లో ముగ్గురు, 2022-23లో 7గురు విద్యార్థులు అర్హత సాధించి మెరిట్ స్కాలర్‌షిప్‌ను పొందుతున్నారు. ప్రతి యేటా ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు కనీసం ఇద్దరు బాసర ఐఐఐటికి ఎంపికవుతున్నారు. ప్రభుత్వం నుండి వచ్చిన తొమ్మిది మంది ఉపాధ్యాయులతోపాటు పాఠశాల పిల్లల తల్లిదండ్రుల సహకారంతో 11 మంది ప్రైవేటు టీచర్లను నియమించుకొని నర్సరీ నుండి పదో తరగతి వరకు ఈ పాఠశాల ఉన్నతమైన ఫలితాలు సాధిస్తుంది. కార్పొరేటర్ పాఠశాలలకు ధీటుగా ఒంటిమామిడిపల్లి ఉన్నత పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్‌లో కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, గ్రంధాలయం ఏర్పాటు చేశారు. మినరల్ వాటర్ ప్లాంట్‌ను సైతం ఏర్పాటు చేసి విద్యార్థినీ, విద్యార్థులకు రక్షిత తాగునీటిని అందిస్తున్నారు.



30న మహబూబాబాద్ జిల్లాకు కేటీఆర్ రాక..

ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలోని పలు అభివద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు ఈనెల 30వ తేదీన మహబూబాబాద్ జిల్లాకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ వ్యవహారాలశాఖ మంత్రి కేటీఆర్ రానున్నారు. పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శశాంక మంగళవారం సంబంధిత అధికారులతో సందర్శించి పర్యవేక్షించారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం వద్ద రూ.50కోట్లతో చేపట్టనున్న మున్సిపాలిటీ అభివద్ధి పనులకు శంకుస్థాపన పనుల ఏర్పాట్లను సందర్శించి పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం రూ.4.60కోట్లతో నిర్మించిన వెజ్ అండ్ నాన్ వెజ్ మోడల్ మార్కెట్ ప్రారంభోత్సవం పనులను, రామచంద్రపురం కాలనీలో ఏ నుండి వై వరకు నిర్మించిన 25 రెండు పడక గదుల(200) ఇండ్ల నిర్మాణ బ్లాకుల పనులు ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. విద్యుత్తు లైన్ల పనులు పర్యవేక్షిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. ప్లాంటేషన్ వేగవంతంగా చేపట్టాలని, ఎత్తైన మొక్కలు నాటాలని, ఇండ్ల వద్ద చిన్నపాటి పూల మొక్కలు నాటాలని సూచించారు. రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాల మధ్య భాగాన్ని తెలంగాణ క్రీడా ప్రాంగణంగా అందంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియం సందర్శించి సభాస్థలి ఏర్పాట్ల పనులను అధికారులతోనూ, భద్రత పనులను పోలీస్ శాఖ అధికారులతోనూ సమీక్షించారు. భోజనాల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, జెడ్పీ సీఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, ఆర్డిఓ కొమరయ్య ,కార్యక్రమ నిర్వహణ నోడల్ అధికారులు సూర్యనారాయణ ,సుధాకర్ గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు ఎర్రయ్య, సీఐలు సతీష్ ,ఫణిధర్ మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, పబ్లిక్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రంజిత్ కుమార్, క్రీడల అభివద్ధి అధికారి అనిల్‌కుమార్, పంచాయతీ అధికారి నర్మద, తాసిల్దార్ ఇమ్మానుయేల్ తదితరులు ఉన్నారు.



గ్రూప్- 4 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీవత్స

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలో గ్రూప్-4 పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీవత్స అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జులై 1న నిర్వహించే గ్రూప్-4 పరీక్షల నిర్వహణపై సంబంధిత రెవెన్యూ, పోలిస్, మెడికల్, ఎలక్ట్రిసిటీ, ఆర్టీసీ, రవాణా, ఎడ్యుకేషన్, సంబంధిత అధికారులతోపాటు పరీక్షల నిర్వహణకు సంబంధించిన చీఫ్ సూపరిండెంట్స్, రూట్ ఆఫీసర్స్ ఇన్విజిలేటర్స్‌తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని ఏర్పాట్లు చేసుకుని సంబంధిత సిబ్బందికి మెటీరియల్ అందజేసినట్టు తెలిపారు. జిల్లాలో మొత్తం 76 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా నర్సంపేటలో 25 కేంద్రాలు, వరంగల్ లో 51 కేంద్రాల్లో 29,819 అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతారని చెప్పారు. ఇందులో 170మంది అభ్యర్థులు ఉర్దూ పరీక్షకు హాజరవుతారని, 29,649 తెలుగు, ఇంగ్లీష్ మీడియం పరీక్షలు హాజరవుతారని అన్నారు. 1271మంది ఇన్విజిలేటర్స్‌ను నియమించినట్టు చెప్పారు. ఎగ్జామినేషన్ సెంటర్స్‌లో సీసీ కెమెరాల నిర్వహణ, పోలిస్ బందోబస్తు, శానిటేషన్ నిర్వహణ, ఎలక్ట్రిసిటీ, తాగునీటి సౌకర్యం అన్ని వసతులు కల్పించామని చెప్పారు. ఈ పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం వేలల్లో నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహిస్తారని తెలిపారు. తిరిగి మధ్యాహ్నం 2.30గంటలకు ప్రారంభించి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్స్‌లో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గ్రూప్-4 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సమయపాలన పాటించి పరీక్షలకు హాజరు కావాలని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం చర్యలు చేపట్టామని అదనపు కలెక్టర్ శ్రీవత్స తెలిపారు. అంతకుముందు పరీక్షలు నిర్వహించడానికి కావాల్సిన మెటీరియల్ చీఫ్‌చీఫ్ సూపరింటెండెంట్‌కు అందించారు. ఈ సమావేశంలో నర్సంపేట ఆర్డీవో శ్రీనివాసులు, పోలిస్‌శాఖ నుండి డీసీపీ కరుణాకర్, నర్సంపేట, వరంగల్ ఏసీపీలు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో నెరవేరిన జిల్లా వాసుల కల

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రమేష్, పట్టణ అధ్యక్షుడు జనార్ధన్



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చొరవతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వాసుల కల నెరవేరిందని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ... భూమి కొను గోలుదారులు, అమ్మకందారులు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ కోసం పక్క జిల్లా ములుగుకు వెళ్తున్నారన్నారు. దూర భారంతో జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని. పరి పాలనా సౌలభ్యం కోసం సీఎం కేసీఆర్ ప్రభుత్వం భూపాలపల్లిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా చేశారన్నారు. మొదట్లో ములుగు జిల్లా కూడా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనే ఉండేదని, తదనంతరం ములుగు కూడా జిల్లా అయిందన్నారు. అయితే అంతకుముందే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ములుగులో ఉండడంతో భూపాలపల్లి జిల్లా వాసులు అక్కడికి వెళ్లాల్సి వస్తున్నదన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం స్థానికంగా నెలకొల్పాలని ఫిబ్రవరిలో భూపాలపల్లికి వచ్చిన మంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కోరారని వివరించారు. సానుకూలంగా స్పందించిన సీఎం కేసీఆర్ ప్రభుత్వం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని సోమవారం ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. జూలై 1 నుంచి జిల్లా కేంద్రంలో కార్యాలయం ప్రారంభించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్టు చెప్పారు. జిల్లా ప్రజల పక్షాన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్,ఎమ్మెల్యే గండ్ర వెంకటరమ ణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతికి కతజ్ఞతలు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివద్ధి చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డికి ఎల్లవేళలా అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

వడగండ్ల వానకు నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి



నవతెలంగాణ-భీమదేవరపల్లి

పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, వడగండ్ల వానకు నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. మంగళవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి డిప్యూటీ తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి మాట్లాడుతూ భీమదేవరపల్లి మండలంలో అర్హులైన పేదలను గుర్తించి ప్రభుత్వ స్థలంలో 125 గజాల ఇంటి స్థలం ఇవ్వాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం గహలక్ష్మి పథకం ద్వారా రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. జీఓ 58 ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలిచ్చి డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలన్నారు. అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. బీసీ కులవత్తులకు లక్ష ఆర్థిక సాయం కోసం గడువు జూలై 20 వరకు పెంచాలన్నారు. కొత్తకొండ గ్రామంలోని సర్వే నెంబర్-2లో రెండు ఎకరాల మూడు గుంటల ప్రభుత్వ స్థలాన్ని పేదల ఇళ్ల స్థలాలకు ఇవ్వాలన్నారు. గతంలో గ్రామ భూస్వామి ప్రభుత్వానికి సరెండర్ చేసిన సర్వేనెంబర్ 564/సి 18 ఎకరాల భూమిని పేదలకు పంచాలన్నారు. సర్వే నంబర్ 564/సి/3లో 45 ఎకరాలు 197లో 10 ఎకరాల 30 గుంటల భూమిని గొల్ల కురుమల పశుగ్రాసానికి ఇవ్వాలన్నారు. ఇటీవల కురిసిన వడగళ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు రూ.10వేల ఆర్థిక సాయం వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు. పని దినాలు 200 రోజులు పెంచుతూ వేతనం రోజుకు రూ.600కు పెంచాలన్నారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ శివకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి జుర్రు సంపత్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఏ బిక్షపతి సీఐటీయూ నాయకురాలు జమున, స్వరూప, సంధ్య, లక్ష్మి, రాజన్న పాల్గొన్నారు.

రైతు పక్షపాతి సీఎం కేసీఆర్

జఫర్గడ్ పెద్ద చెరువు ఆన్లైన్ రిజర్వాయర్ అనుమతులు మంజూరు

మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



నవతెలంగాణ-జఫర్‌గడ్

స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతు పక్షపాతిగా నిలుస్తూ వ్యవసాయాన్ని పండుగ చేయాలని సాగుకు అధిక ప్రాధాన్యతకు, ప్రాజెక్టులకు రూపకల్పన చేసి నిధులు కేటాయించారని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జఫర్ గడ్ పెద్ద చెరువును ఆన్లైన్ రిజర్వాయర్ మంజూరు చేస్తూ, రూ.6కోట్ల20 లక్షలు పరిపాలన అనుమతులు వచ్చినట్లు తెలిపారు. జఫర్గడ్ పెద్ద చెరువు ఆన్లైన్ రిజర్వాయర్ అవడంతో పంట పొలాలు సస్యశ్యామలం అవుతాయని తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో సాగునీరు లేని ప్రాంతం జఫర్గడ్ ఒకటి ఉందని, శాశ్వత ప్రాతిపాదికన సాగునీరు రావడం కోసం ఉప్పుగల్లు రిజర్వాయర్ ఉంది కెనాల్ కాలువ చెరువు మీద నుంచి వెళ్తుందని, జఫర్గడ్ పెద్ద చెరువును ఆన్లైన్ రిజర్వాయర్ చేయాలని సీఎం కేసీఆర్‌కు ప్రతిపాదనలు పంపగా చెరువును ఆన్లైన్ రిజర్వాయర్ చేస్తూ జఫర్గడ్ మండలానికి కానుకగా అనుమతి ఇచ్చారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు దేవాదుల ఎత్తిపోతల పథకం రూపకల్పన చేసినట్టు చెప్పారు. దేవాదుల ఎత్తిపోతల పథకంతో ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందుతుందన్నారు. 2003లో దేవాదుల ఎత్తిపోతల పథకం టెండర్లు పిలిచి పనులు ప్రారంభించామన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం వల్ల తెలంగాణలో ఉన్న సాగు ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదన్నారు. కానీ, స్వరాష్ట్రంలో సాగు తాగు నీరు ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయించి సాగు తాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆరేకే దక్కిందన్నారు. రైతుబంధు, రైతు బీమా, రైతులకు వ్యవసాయం కోసం నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, రైతుబంధు జిల్లా సభ్యుడు అన్నం బ్రహ్మారెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, జిల్లా నాయకులు రాజేష్ నాయక్, మాజీ ఎంపీపీ గాదేపాక అయోధ్య, సర్పంచ్ గోనె జయపాల్ రెడ్డి, మంద మల్లయ్య, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నాగరాజునాయకులు భూక్య రవి, బాదావత్ రవి, పెద్దిరెడ్డి, యాదగిరి, మోహన్ రావు, సుధాకర్ బాబు, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, వార్డ్ మెంబర్ కుక్కల సారంగం పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి



నవతెలంగాణ-భూపాలపల్లి

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయప్రద డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జయప్రద అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జయలక్ష్మి మాట్లాడారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) అంగన్‌వాడీ ఉద్యోగుల రాష్ట్ర జీపు జాత ఈనెల 16వ తేదీన అదిలాబాద్ జిల్లాలో ప్రారంభమైన నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కు చేరుకోవడం జరిగిందన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. ఐసిడిఎస్‌కు బడ్జెట్‌లో నిధులు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలన్నారు. అంగన్‌వాడీలకు పక్కా భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. పని భారం తగ్గించాలని, అధికారుల వేధింపులు ఆపాలన్నారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అనేక ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకుని అంగన్వాడి టీచర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. గత 45 సంవత్సరాల నుండి ఐసిడిఎస్‌లో పనిచేసిన అంగన్‌వాడీ టీచర్లను ఆయాలను పర్మినెంట్ చేయాలని అన్నారు. 60 సంవత్సరాలు దాటిన అంగన్వాడి టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు టీచర్‌కు రూ.3లక్షలు ఆయాకు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. లేదంటే వచ్చే నెల 10వ తేదీన అన్ని జిల్లా కలెక్టరేట్ ఆఫీసుల ముందు ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటమ్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బందు సాయిలు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి రమేష్, సీఐటీయూ భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఆకుదారి రమేష్, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సత్యవాణి జిల్లా, నాయకురాలు పద్మక్క సిఐటియు నాయకులు మానేటి శ్రీనివాస్, సెక్టార్ లీడర్లు అంగన్వాడి టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన జర్నలిస్టులందరికీ

ఇండ్ల స్థలాలు ఇప్పించే ప్రయత్నం చేస్తాం

గ్రేటర్ వరంగల్ జర్నలిస్టుల సమన్వయ కమిటీ

నవతెలంగాణ-హన్మకొండ

గ్రేటర్ వరంగల్ లోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇప్పించే ప్రయత్నం చేస్తామని గ్రేటర్ వరంగల్ జర్నలిస్టుల సమన్వయ కమిటీ సభ్యులు ప్రకటించారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి రావాల్సిన ఇండ్ల స్థలాల గురించి చర్చించేందుకు మంగళవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఫోటో-వీడియో జర్నలిస్టులతో సమావేశం సిక్స్ మెన్ కమిటీ ఏర్పాటు చేశారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్, టీయూడబ్ల్యూజే-143 రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, కమిటీ సభ్యులు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, టీయూడబ్ల్యూజే(ఐజేయూ), టీయూడబ్ల్యూజే-143 హన్మకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, మస్కపురి సుధాకర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వేముల బొల్లారం సదయ్య హాజరయ్యారు. ఇంటిస్థలాలు అందించే విషయంలో జర్నలిస్టులకు ఉన్న అనుమానాలను సిక్స్ మెన్ కమిటీని అడిగి నివత్తి చేసుకున్నారు. పలు విలువైన సలహాలు, సూచనలు అందించారు. అందరి సూచనలను పరిగణనలోకి తీసుకుని ముందుకెళ్తామని సిక్స్ మెన్ కమిటీ హామీ ఇచ్చింది. ఎవరికైనా సందేహాలుంటే నేరుగా కమిటీని సంప్రందించాలని, సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టింగులు చేయరాదని సూచించింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఫోటో, వీడియో జర్నలిస్టులు పాల్గొన్నారు. క్లబ్ కోశాధికారి బోల్ల అమర్, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, ఈసీ మెంబర్లు, నయీం, అంజి, హరీష్, దిలీప్, సీనియర్ ఫోటో-వీడియో జర్నలిస్టులు సకినాల శ్యాం, దాసరి శ్రీనివాస్, సంపెట వెంకటేశ్వర్లు, తోట తిరుమల్, మున్నా 60మంది ఫోటో-విడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

ప్రతీ డెస్క్ వర్కింగ్ జర్నలిస్టుకు ఇండ్ల స్థలం అందేలా చూడాలి : డెస్క్ జర్నలిస్టులు

డెస్క్ వర్కింగ్ జర్నలిస్టులకు నివేశన స్థలాలు వచ్చేలా చూడాలని డెస్క్ జర్నలిస్టులు సిక్స్ మెన్ కమిటీని కోరారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన డెస్క్ జర్నలిస్టులతో కో-ఆర్డినేషన్ సమావేశం జరిగింది. సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్, టీయూడబ్ల్యూజే-143 రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, కమిటీ సభ్యులు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, టీయూడబ్ల్యూజే(ఐజేయూ), టీయూడబ్ల్యూజే-143 హన్మకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, మస్కపురి సుధాకర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వేముల బొల్లారం సదయ్య హాజరయ్యారు. పలువురు సభ్యులు అక్రిడేషన్ లేకుండా పనిచేస్తున్న వారిని కూడా హౌజింగ్ లిస్టులో పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. అతి త్వరగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెల్లాలని కోరారు. నమస్తే తెలంగాణ ఎడిషన్ ఇన్‌చార్జి కనపర్తి రమేశ్, సాక్షి ఎడిషన్ ఇన్‌చార్జి వర్దెల్లి లింగయ్య, ఈనాడు ఇన్‌చార్జి రామచంద్రం, పలువురు సీనియర్ డెస్క్ ఇన్‌చార్జీలు, డెస్క్ జర్నలిస్టులు, దాదాపు 70మంది పాల్గొన్నారు.

చెరువులో అక్రమంగా మట్టి తీసిన వారిపై ఫిర్యాదు

స్పందించిన ఇరిగేషన్ ఏఈ దిలీప్‌కుమార్

నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రం లోని కుమ్మరికుంట చెరువులో అక్రమంగా చెరువు మట్టిని తీసుకుంటూ బాధితులను బెదిరిస్తున్నారని 'చెరువును తోడేస్తున్న తోడేళ్లు ' అనే శీర్షికన కథనం నవతెలంగాణ పత్రికలో మంగళ వారం ప్రచురితమైంది. ఇదే రోజు ఇరిగేషన్ ఏఈ దిలీప్‌కుమార్ స్పందించి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు వనజ, సందీప్, చందు, ఏఈతో మాట్లాడుతూ చెరువు మట్టి తోడేస్తూ అర్ధరాత్రి వేళల్లో స్థానికంగా ఉన్నవారికి నిద్ర లేకుండా చేస్తున్నారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని వేడుకొన్నారు. దీనికి స్పందించిన ఏఈ వెంటనే అక్రమంగా మొరం తీసిన బాధ్యులైనపై చర్య తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శాఖన్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం ఏఈ మాట్లాడుతూ బాధితులు తెలిపిన ప్రకారం మండల కేంద్రంలో కుమ్మరికుంట చెరువులో గత రెండు నెలల నుండి అర్ధరాత్రిలు అక్రమ మొరం రవాణా చేస్తున్నప్పటికీ మండల కేంద్ర అధికారులు ఎవరూ పట్టించుకోవడంపై విచారం వ్యక్తం చేశారు. మండలంలో ఎక్కడైనా చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మొరం తీస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా చెరువు మట్టి తీయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని చెరువును చదును చేసి సమానంగా చేస్తామని హామీ ఇచ్చారు.

బొమ్మాపూర్ క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ క్రాస్ రోడ్ వద్ద మంగళవారం మహాదేవపూర్ ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఈ తనిఖీల్లో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాల్వపల్లిలో కూలిన పెంకుటిల్లు



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాల్వపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం మాదిరెడ్డి లక్ష్మి భర్త బుచ్చిరెడ్డి పెంకుటిల్లు అకాల వర్షానికి కూలిపోయింది. దీంతో ఆ కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో, అయోమయంలో పడి పోయింది. పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ఆర్థికపర అంశాలపై అవగాహన తప్పనిసరి

యూనియన్ బ్యాంకు చిట్యాల బ్రాంచ్ మేనేజర్ సురేష్

నవతెలంగాణ-చిట్యాల

విద్యార్థులు ఆర్థికపరమైన అంశాల పట్ల విద్యార్థి దశ నుండే సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని యూనియన్ బ్యాంకు చిట్యాల బ్రాంచ్ మేనేజర్ సురేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యత అనే అంశంపై మండలస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రథమ విజేతలుగా నైన్ పాక పాఠశాలకు చెందిన పి అజయ్, టి భాను ప్రసాద్ నిలువగా చిట్యాల ప్రభుత్వ పాఠశాలకు చెందిన సంజయ్, కే హాసిని,ద్వితీయ స్థానంలో చిట్యాల కేజీబీవీ పాఠశాలకు చెందిన సిరివెన్నెల అంజన్న తృతీయ స్థానంలో నిలిచారని తెలిపారు. విజేతలకు యూనియన్ బ్యాంక్ మేనేజర్ సురేష్ మండల నోడల్ ఆఫీసర్ రఘుపతి ప్రైజ్ మనీతోపాటు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలిమారెడ్డి, శ్రీధర్, రామకృష్ణ, రజిత, యోగానందచారి, సరస్వతి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్ షాపులు తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని పలు విత్తనాలు, ఎరువులు దుకాణాల్లో మంగళవారం మండల వ్యవసాయశాఖ అధికారి ఎం ప్రభావతి తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు, స్టాక్ వివరాలు తనిఖీ చేశారు. కొంతమంది డీలర్లు ఏమ్మార్పీ ధరకంటే ఎక్కువ ధరకు విత్తనాలు విక్రయిస్తూ రైతులకు ఎమ్మార్పీ ధరతో బిల్లులు ఇస్తున్నారని, కొంతమంది రైతులు తమ దృష్టికి తీసుకు వచ్చినట్టు తెలిపారు. డీలర్లు ఎవరైనాఅధిక ధరలకు విక్రయాలు జరిపినా, నకిలీ విత్తనాలు అమ్మినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆమె వెంట ఏఈఓ ధర్మేంద్ర, డీలర్లు, తదితరులు ఉన్నారు.



ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

విద్యార్థి దశ నుండి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలని ఎంఈఓ ప్రభాకర్, ఎస్‌బిఐ మేనేజర్ ధర్మరాజు అన్నారు. ఆర్.బి.ఐ దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆల్ ఇండియా క్విజ్ ఆన్ ఫైనాన్షియల్ లిటరసీ మండల స్థాయి పోటీలను మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ, ఎస్‌బిఐ మేనేజర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆర్థిక అంశాల పట్ల ఆసక్తిని కలిగి ఉండాలని ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పోటీలో మొట్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని, కేజీబీవీ విద్యార్థులు ద్వితీయ బహుమతిని, మొగులపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు తతీయ బహుమతిని గెలుచుకున్నారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రంతో పాటు నగదు పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ఎల్ కౌన్సిలర్ బుర్రసాగర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సామల రమేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



గ్రామీణ పేద క్రీడాకారుల ప్రోత్సాహమే లక్ష్యం

అంతర్జాతీయ వాలీబాల్ మాజీ క్రీడాకారుడు పాలడుగు వెంకటకృష్ణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

గ్రామీణ స్థాయి పేద క్రీడాకారులకు తగిన క్రీడా ప్రోత్సాహాన్ని కల్పించడమే తన లక్ష్యమని మాజీ అంతర్జాతీయ వాలీబాల్ సీనియర్ క్రీడాకారుడు మరియు హైదరాబాద్ డాజిల్ స్పోర్ట్స్ అధినేత పాలడుగు వెంకటకష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తారకరామా కాలనీకి చెందిన క్రీడాకారులకు వెంకటకష్ణ 30000/- విలువ చేసే క్రికెట్ క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భముగా వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా డాజిల్ స్పోర్ట్ పని చేస్తుందని, తాను పుట్టిన గ్రామంలోని నిరుపేద ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి, వారికి ప్రోత్సాహం అందిస్తూ, వారికి చేయూతగా నిలిచి, మంచి క్రీడాకారులు గా ప్రోత్సహించాలని అన్నారు. అలాగే క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని, క్రీడల వల్ల శారీరక దఢత్వం కలిగి ఉంటారని, పటుత్వం కోల్పోకుండా ఉంటారని అన్నారు. అలాగే యువత కూడా క్రీడా రంగాల్లో రాణించాలని అన్నారు. క్రీడా రంగంలో రాణించే యువతకు నా ప్రోత్సాహం ఎప్పుడు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శివ, తలశిల రాఘవులు, యువ క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.


బహుళ జాతి కంపెనీల దగా...!

నవతెలంగాణ-వాజేడు

ఎండనక, వాననక... భూతల్లిని నమ్ముకొని పంటను తీసి కుటుంబతోపాటు దేశానికీ అన్నం పెట్టె రైతులు నేడు దళారులు, కంపెనీల చేతిలో నిత్యం మోసపోతున్నారు. రైతుల వ్యవసాయానికి పెట్టుబడుల ఖర్చుల అవసరాలను ఆసరా చేసుకొని పలు రకాల బహుళ జాతి కంపెనీలు ఒప్పంద వ్యవసాయం పేరుతో రైతులకు అధిక దిగుబడులు వస్తాయని, పంట నష్టం కలిగితే నష్టపరిహారం ఇస్తామని నమ్మబలికి రైతులతో ఒప్పంద వ్యవసాయం చేయిస్తున్నారు. ఇందుకు ములుగు జిల్లా వాజేడు మండలం మొరుమూరు పంచాయతీనే నిదర్శనం.

మొరుమూరు పంచాయతీ పరిధి ఆరుగుంటపల్లి, బిజినెపల్లి, మొరుమూరు, బొల్లారం గిరిజన గ్రామాల్లో సుమారు బహుళ జాతి (సీపీ,సింజెంట)కంపెనీలకు చెందిన మొక్కజొన్న పంట 150 ఎకరాల మేర వేసి నష్టపోయి రైతులు అప్పులపాలయ్యారు. మొక్కజొన్న పంట వ్యవసాయం (ఒప్పంద వ్యవసాయం) చేసేందుకు ఎకరానికి 3టన్నులు దిగుబడి వస్తుందని, ఒక్క టన్ను ధర రూ.29,000 ఇచ్చేలా, దిగుబడి రాకపోతే నష్టపరిహారం కంపెనీలు ఇచ్చేలా సదరు కంపనీలు రైతులతో ఒప్పంద కుదుర్చుకున్నాయి. దీంతో సుమారు 50మంది సొంత, కౌలు రైతులు 150 ఎకరాల్లో ఒప్పంద వ్యవసాయం చేశారు. ఎకరం పంటకు రూ.50వేలు ఖర్చు రాగా టన్ను మాత్రమే దిగుబడి వచ్చిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కనీసం పెట్టుబడి సైతం రాక అప్పుల పాలయ్యామని, ఒక్కో రైతు మొక్కజొన్న కంపెనీ డీలర్లకు రూ.30వేల నుండి రూ.80వేల వరకు అప్పుల పాలయ్యామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఒప్పందం ప్రకారం మొక్కజొన్న కంపెనీల డీలర్లను నష్ట పరిహారం చెల్లించాలని అడగగా డీలర్లు ఒప్పంద మాట తప్పి నష్ట పరిహారం ఇచ్చేది లేదని తెగేసి చెప్పటంతో రైతులు విస్తూపోతున్నారు. తమ మూడు నెలల కష్టం కూడ నష్టపోయామని ఆందోళన చెందుతున్నారు. నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించాలని అధికారులను కోరుతున్నారు.

దిగుబడి రాక అప్పుల పాలైన మొక్కజొన్న రైతులు
పంట నష్ట పరిహారమివ్వాలని వేడుకోలు



దిగుబడి రాలేదు



రెండు ఎకరాలు దిగుబడి రాలేదు. డీలర్‌కు రూ.80వేలు అప్పు అయ్యా. ఒప్పందం ప్రకారం కంపెనీలు నష్ట పరిహారం ఇవ్వాల్సి-
శ్యామల చంటి, రైతు ఆరుగుంటపల్లి

న్యాయం చేయాలి



మొరుమూరుజి కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్, అధికారులు స్పందించి మండలం లోని మొక్కజొన్న రైతులు న్యాయం చేయాలి. కంపెనీ డీలర్ల పై చర్యలు తీసుకుని రైతులకు పరిహారం చెల్లించాలి.
- గొంది కామేశ్వరరావు

కంపెనీలపై చర్యలు తీసుకోవాలి



మోసపూరిత హామీలు ఇచ్చి పంట నష్టానికి కారణమైన(సీపీ, సింజెంట) మొక్కజొన్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలి. నష్ట పోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి.
-మడకం నరేష్, రైతు, ఆరుగుంటపల్లి



డీఏ బిల్లులు వాయిదా పద్ధతిలో చెల్లింపు సరికాదు

నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వ ఉద్యోగులకు వాయిదా పద్ధతిలో చెలంపు విధానం సరి కాదని పిఆర్టియు మండల శాఖ అధ్యక్షుడు బిల్ల రఘునాథరెడ్డి అన్నారు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేరుకే బంగారు తెలంగాణ ఉద్యోగులకు 18 వాయిదాలలో పి ఆర్ సి ఎరియర్స్ ఇస్తామని చెప్పి సంవత్సరాలు గడిచిన ఇంత వరకు ఇవ్వక పోవడం విడ్డూరమన్నారు నాలుగు వాయిదాలు మాత్రమే చెల్లించి 14 నెలల బిల్లుల చెల్లించకపోవడం బాధాకరమన్నారు. కొత్తగా డి ఎ ఎరియర్స్ 17 వాయిదాలుగా ఇస్తామనడం ఉద్యోగులను మెసగించడమేనన్నారు. బిల్లులు రావాలంటే కమిషన్ ఇవ్వాల్సిన దుస్థితి రావడం దురదష్టకర మన్నారు. మెడికల్ బిల్లులు ,సరెండర్ బిల్లులకు కమిషన్ ఇస్తేనే పాస్ అవ్వడం బాధకరమన్నారు. జీతాలు 10 తారీఖున రావడం తెలంగాణ అనవాయతి అయ్యిందన్నారు. గతంలో లాగ ఉద్యోగులకు సక్రమంగా చెల్లింపులు చేయాలని .ఉద్యోగులను మరోసారి మోసం చేయకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యుగేందర్, మహేందర్, నరేందర్, బాపు సుమన్, భరత్ పద్మరేఖ పాల్గొన్నారు.



బీజేపీ ఇంటింటి ప్రచారం

పాల్గొన్న కీర్తిరెడ్డి

నవతెలంగాణ-రేగొండ

మండల కేంద్రంలో మహా జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా రేగొండ లో ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నంపల్లి పాపన్న పాల్గొని మాట్లాడారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు కోసం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయడానికి ఇంటింటి కార్యక్రమం నిర్వహించామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరంకుషత్వంగా వ్యవహరిస్తుందని అన్నారు. రాబోవు ఎన్నికలలో తెలంగాణలో భూపాలపల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత విద్య, వైద్యం అందిస్తామని అన్నారు. ఒక కుటుంబంలో ఇద్దరికీ భార్య భర్తకు ఇద్దరికీ పెన్షన్ అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడునూతుల నిషిధర్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోల్సాని తిరుపతిరావు జిల్లా ఉపాధ్యక్షుడు కాంతాల సర్వోత్తమ్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గన్ రెడ్డి లింగారెడ్డి, జిల్లా నాయకులు మెతుకుపల్లి బుచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సురుగురి రాజేందర్ రెడ్డి, పెండ్యాల రాజు, బండి శ్రీనివాస్, మండల నాయకులు అంబటి రాజకుమార్, కౌడగాడు రాకేష్ మల్లేష్ మల్లారెడ్డి, వంగ రాజయ్య, ఎల్లావుల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు న్యాయం చేయాలి

జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్

నవతెలంగాణ - ములుగు

ఉపాధి హామీ కూలీలకు సరైన న్యాయం చేయాలని,అందులో పని చేస్తున్న సిబ్బందిన్ని రెగ్యులరైజ్ చేయాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సుమారు 500 మందితో కూలీలతొ కలిసి ఉపాధి హామీపై కేంద్ర ప్రభుత్వం వహిస్తున్న కుట్రను ఎండగట్టడానికి నిరసిస్తూ మంగళవారం గిరిజన భవన్‌లో సమావేశం ఏర్పాటు చేసి అక్కడి నుండి ర్యాలీగా కలెక్టరేట్‌కు వచ్చి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గోవింద్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉపాధి హామీ నడిచినప్పుడు ఇచ్చిన వేసవి భత్యంను కేంద్ర ప్రభుత్వం కూడా కొనసాగించాలని అన్నారు. ఉపాధి హామీ పనిలో గ్రూపు వారిగా డిమాండ్ ఇవ్వడానికి అవకాశం ఇవ్వాలని, పూర్వ పద్దతిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కూలీలకు ఇచ్చే గడ్డపార,పార, నీటి చార్జీలను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించాలని, ఆధార్ కార్డుతో సంబంధం లేకుండా పని అడిగిన అందరూ కూలీలకు పని కల్పించాలని అన్నారు. 18 సంవత్సరాలుగా ఉపాధి హామీ కూలీలకు తోడుగా ఉండి ఎండలో, వానలో, కరోనా కాలంలో కూడా కలిసి పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్, ఏపీవోలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ రాందాస్,మేకల సంజీవ్ కష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలి

అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి

నవతెలంగాణ-వెంకటాపురం

ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి, అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేయాలనీ అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ రక్షణ, అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం అమలు ఉద్యోగ భద్రత, గ్రాటిటీ అమలు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 16న ఆదిలాబాద్‌లో ప్రారంభమైన అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర జీపు జాతా 20 జిల్లాలు పర్యటించి భద్రాచలం మీదుగా ములుగు జిల్లాలోకి వెంకటాపురం(నూగురు)ప్రవేశించింది. అనంతరం జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ జాతకు అంగన్వాడి టీచర్లు ఆయాలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జయలక్ష్మి మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన 9ఏండ్లలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదని అన్నారు. 100 శాతం ఉన్న బడ్జెట్ ను 60 శాతానికి తగ్గించి మొత్తంగా అంగన్వాడి వ్యవస్థను నిర్వీర్యం చేసిందని అన్నారు. దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తే 2018లో టీచర్లకు రూ.1500, హెల్పర్లకు రూ.750, మినీ వర్కర్లకు రూ.1250 పెంచిందన్నారు. కానీ కేంద్రం వాటా తన బడ్జెట్ 40 శాతం తగ్గించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని చెల్లించడం సాధ్యం కాదని చెబుతోందన్నారు. బడ్జెట్ తగ్గింపు వల్ల మొత్తం ఐసిడిఎస్ సేవలకు అంతరాయం కలుగుతుందన్నారు. పక్కా భవనాలు, పోషకాహారం, సెంటర్ అద్దెలు, మెనూ చార్జీలు పెంపు, ఖాళీ పోస్టులు భర్తీ తదితర సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులను అమలు చేయాలనీ, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని కనీస వేతనం పెన్షన్, ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. 2022 ఏప్రిల్ 25న అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులకు 1972 చట్టం ప్రకారం గ్రాటిటీ అమలు చేయాలని తీర్పు ఇచ్చిప్పటికి అమలు చేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ పట్ల అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడి ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట లక్ష్మి,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండి దావుద్, కె నర్సింహాచారీ, బోడ రమేష్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె సరోజన, కె సమ్మక్క, ప్రేమకుమారి, వెంకట రమణ, స్వరూప, రత్న కుమారి, జమున రాణి, దమయంతి, విజయలక్ష్మి, సత్యనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.







జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50శాతం రాయితీ కల్పించాలి

టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లాలో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో 50శాతం రాయితీతో విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే(ఐజేఏ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు క్యాతం సతీష్‌కుమార్,సామంతుల శ్యామ్ కోరారు. మంగళవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబందిత విద్యాశాఖ అధికారికి ఆదేశాలు జారీ చేయాలని వినతిపత్రం అందించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రామ్‌కుమార్‌ను కూడా కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తు, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి వార్తల రూపాల్లో తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం తమవంతు బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని 11 మండలలాకు చెందిన వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50శాతం పీజు రాయితీ అందేలా సంబంధించిన జిల్లా విద్యాశాఖ అధికారికి జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అన్ని మండలాలలో ఉన్న ఎంఈఓలకు ఆదేశాలు ఇచ్చి జర్నలిస్ట్ పిల్లల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని కోరారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించి తక్షణమే అమలు చేస్తానని హామీ ఇవ్వడం సంతోకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చింతల కుమార్‌యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు రచెర్ల ప్రభాకర్, రమేష్, కారంగుల శ్రీనివాస్,రాళ్ళ బండి శ్రీనివాస్,యాంసాని రాజు, ప్రభాకర్, పూర్ణచందర్, రమేష్, సారంగపాణి, టెమ్ జూ అధ్యక్షుడు సాంబయ్య. చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ దారుల ధర్నా విజయవంతం చేయాలి

రిటైర్డ్ పెన్షన్ దారుల జిల్లా కన్వీనర్ బోనాల రాజమౌళి

నవతెలంగాణ-గణపురం

నేడు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యాచరణ సమితి జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా కన్వీనర్ బోనాల రాజమౌళి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో పెన్షనర్లకు నగదు రహిత చికిత్స వర్తింపచేయాలన్నారు. పెండింగ్ ఉన్న రెండు డీఎలను వెంటనే విడుదల చేయాలన్నారు. పెన్షనర్ల సమస్యలను వెంటనే తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ వరుణ కుమారి, కర్ణాకర్‌రావు. తదితరులు పాల్గొన్నారు.

అనుమతి పొందిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి

ఏవో ఐలయ్య, ఏఈఓ మౌనిక

నవతెలంగాణ-గణపురం

అనుమతి పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని ఏవో ఐలయ్య, ఏఈఓ మౌనిక అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డీలర్లు ఎంఆర్పి రేటుకు మించి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే రైతులు బిల్లులు తీసుకోవాలన్నారు. ప్రతి ఎరువుల దుకాణం ముందు ధరల పట్టికను ఏర్పాటు చేయాలన్నారు. నిల్వ ఉన్న మందులు అమ్మొద్దని సూచించారు.



చర్యలు తీసుకోవాలి : ఎన్ఎస్‌యూ

నవతెలంగాణ-మహదేవపూర్

విద్యా హక్కుల చట్టాన్ని అమలు చేయని, కనీస విద్యాశాఖ నిబంధనలు పాటించని ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యు మండల అధ్యక్షులు రంజిత్‌కుమార్ కోరారు. మంగళశారం మండల విద్యాధికారికి వినసపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. గత విద్యా సంవత్సరం కంటే, ఈ విద్యా సంవత్సరంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠశాల యజమాన్యమే అధిక రేట్లకు పుస్తకాలను విక్రయిస్తున్నారని, సదరు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.



బీఎస్పీ ములుగు జిల్లా ఇన్‌చార్జిగా రాజేందర్ ముదిరాజ్ నియామకం

నవతెలంగాణ - ములుగు

బీఎస్పీ ములుగు జిల్లా ఇన్‌చార్జిగా వీరబోయిన రాజేందర్‌ముదిరాజ్‌ను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నియమించారు. ఈ సందర్భంగా రాజేందర్ ముదిరాజ్ (రిటైర్డ్ ఆర్మీ) మాట్లాడుతూ ఆర్మీ జవాన్‌గా 18 సంవత్సరాలు సేవ చేసిన తనకు కుల, మత, ప్రాంతీయతకు అతీతంగా రాజ్యాంగమే అజెండా గా పని చేస్తున్నానని తెలిపారు. బీఎస్పీ సిద్ధాంతం నచ్చి, ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పార్టీలో చేరానని అన్నారు. మహనీయుల సిద్ధాంతం తో దేశంలో ఉన్న 52శాతం బీసీల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బీఎస్పీఅన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీలకు 60-70 ఎంఎల్ఏ సీట్లు ఇచ్చే పార్టీ బీఎస్పీ అన్నారు. తనకు జిల్లా ఇంఛార్జి భాద్యతలు అప్పగించిన ప్రవీణ్‌కుమార్‌కు, సహకరించిన జిల్లా అధ్యక్షుడు శనిగరపు నరేష్ కుమార్ కి, తోటి జిల్లా ఇన్‌చార్జి మైస సతీశ్, బడే కృష్ణ, జిల్లా, అసెంబ్లీ నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. బీఎస్పీ తోనే తెలంగాణ లో బహుజన రాజ్యం సాధ్యమని అన్నారు. బీసీలు రాజకీయ శక్తిగా ఎదిగి దేశానికి పాలకులు కావాలని ఆకాంక్షించారు.

బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బొట్ల కార్తిక్ నియామకం



నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా ములుగు మండలం జాకారం గ్రామానికి చెందిన బొట్ల కార్తిక్‌ను బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పి) తెలంగాణ రాష్ట్ర కార్యని ర్వాహక సభ్యుడిగా నియామకం చేసినట్లు బిఎస్పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా బొట్ల కార్తిక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీలో అవకాశం ఇచ్చినందుకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.

గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మె నోటీస్



నవతెలంగాణ-వేలేరు

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలోని గ్రామ పంచాయతీల సిబ్బంది ఆ సంఘ మండల అధ్యక్షులు నోముల రమేష్, ప్రధాన కార్యదర్శి చింతల సాంబయ్యల ఆధ్వర్యంలో ఎంపిడిఓ లక్ష్మిప్రసన్న, ఎంపీఓ విమలకు మంగళవారం సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కారోబార్, బిల్‌కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, కనీస వేతనం అమలు చేయాలని, అర్హత గల సిబ్బందికి పదోన్నతులు కల్పించాలని తదితర 17 రకాల డిమాండ్లతో సమ్మె నోటీస్ ఇచ్చారు. జూలై 6 నుండి సమ్మె చేస్తామని తెలిపారు.

తుల్జా భవాని ఆలయంలో ఎమ్మెల్యే చల్లా పూజలు



నవతెలంగాణ-పరకాల

మహారాష్ట్రలోని తుల్జా భవానిఆలయంలో మంగళవారం పరకాల నియోజకవర్గ ప్రజలు అన్ని రంగాల్లో ఆర్థికంగా, సామాజికంగా అభివద్ధి చెందాలని ఆలయ అర్చకులతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌తో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బందంతో బయలుదేరి తుల్జా భవాని ఆలయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజలు అన్ని రంగాల్లో అభివద్ధి చెందాలని సీఎం కెసిఆర్ మొక్కుబడిలో భాగంగా ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.

ప్రైవేటు విద్యా సంస్థల అధిక ఫీజుల వసూళ్లను అరికట్టాలి



నవతెలంగాణ-నర్సంపేట

ప్రయివేటు విద్యా సంస్థల అధిక ఫీజు వసూళ్లను అరికట్టాలని టీఎస్ఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు ధారవత్ సుభాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్అండ్‌బీ గెస్టుహౌజ్‌లో నిర్వహించిన సమావేశంలో సుభాష్ మాట్లాడుతూ ప్రయివేటు విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యను వ్యాపారంగా మార్చేశారన్నారు. విద్య హక్కు చట్ట ప్రకారం ఫీజు వసూళ్లు, పాఠశాలల్లో సౌకర్యాలు, అర్హులైన ఉపాధ్యాయుల నియమాకంవంటి అమలు చేయడంలేదన్నారు. అధిక ఫీజు వసూలే కాకుండా బుక్స్, యూనిఫారాల పేరిట అదనపు వసూళ్లకు పాల్పడుతూ విద్యార్థి తల్లిదండ్రులను మోసగిస్తున్నారని ఆరోపించారు. వెంటనే విద్యాధికారులు స్పందించి పాఠశాలలను తనిఖీచేసి నియంత్రించాలన్నారు. లేకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళలను చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జాటోతు రాజేష్, భూక్య నవీన్, బోడ సురేష్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బీఐ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు



నవతెలంగాణ-చెన్నారావుపేట

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జి20 సదస్సును ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో క్విజ్ పోటీలను బుధవారం నిర్వహించారు. పోటీల్లో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చెలకలపల్లి సిద్ధార్థ, వెలిదె ఆకాష్ ప్రథమ స్థానం పొందారు.గైడ్ టీచర్ గా ఆమంచ రవి కుమార్ వ్యవహరించారు. వీరికి రూ.5వేలనగదు బహుమతి,ప్రశంసా పత్రం అందించారు.ద్వితీయ బహుమతిని జల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు బి. రాహుల్, బి.చరణ్‌లు పొందారు. వీరికి రూ.4వేల బహుమతిని ప్రధానం చేశారు. డి.అశోక్ గైడ్ టీచర్‌గా వ్యవహరించారు. తృతీయ బహుమతిని లింగాపురం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎం.సుశ్మిత,బి.వినయ్ పొందారు. వీరికి రూ.3వేల బహుమతిని అందజేశారు.గైడ్ టీచరుగా సిహెచ్.పరమేశ్వర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ హవేలీ రాజు, ఎస్‌బీఐ మేనేజర్ మనోజ్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రసన్న, నరేష్, ఉపాధ్యాయులు పోలేపల్లి రవి, తుమ్మ వేణుబాబు, సుధాకర్, ఎం.సరస్వతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దళిత బంధు అమలు స్వాగతిస్తున్నాం



నవతెలంగాణ-నర్సంపేట

అనాదిగా అన్నిరంగాల్లో వెనుకబడిన దళితులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకం అమలు చేయడాన్ని స్వాగతి స్తున్నట్లు మాల మహానాడు వరంగల్ జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగరావు తెలిపారు. మంగళవారం ఆర్అండ్‌బీ గెస్టుహౌజ్‌లో నిర్వహించిన సమావేశంలో నర్సింగరావు మాట్లాడుతూ దళిత బంధును సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి 1100ల మందికి ఇవ్వాలని నిర్ణయించడం హర్షనీయమన్నారు. ఈ సమావేశంలో మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు శీలంశంకర్, డివిజన్ అధ్యక్షులు పత్రి కుమార్,ఉపాధ్యక్షులు కడగండ్ల అశోక్‌రావు, పడిదం రాజేందర్, కడగండ్ల యాకయ్య, యశోద నర్సింగం, పీసరి రంజిత్ కుమార్, ఈద విజేందర్, బక్కి కుమార్, కోడి కృష్ణాకర్, పీసరి అనిల్ కుమార్, కర్నాకర్, కనుకుల బాబు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-శాయంపేట

యువత చదువుతోపాటు, క్రీడల్లో రాణించాలని స్థానిక సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. శాయంపేటకు చెందిన శాయంపేట ఈగల్స్ టీం వాలీబాల్ క్రీడాకారులకు మంగళవారం సర్పంచ్ కందగట్ల రవి తన తండ్రి కందగట్ల సమ్మయ్య స్మారకర్థం టీషర్ట్స్, క్రీడా పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చేనేత సొసైటీ డైరెక్టర్ దిడ్డి ప్రభాకర్, నాయకులు వినుకొండ శంకరాచారి, చింతల వెంకట్రాం నరసయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతీ కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామపార్టీ అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం గ్రామ పార్టీ అధ్యక్షులు పనిచేయాలని ఆయన అన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెలు నిర్మాణం చేసి పార్టీ గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలన్నారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని అన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులను బూతు స్థాయి కమిటీ లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి గ్రామ అధ్యక్షులు కూసం రామచందర్‌తో పర్వతగిరి ఎంపీటీసీ బొట్లమహేంద్ర, సోమారం ఎంపీటీసీ సరోజిని లచ్చునాయక్, అధ్యక్షులు భాస్కర్, కన్వీనర్ నరకుడు రవీందర్, బీసీ సెల్ అధ్యక్షులు బందెల వెంకన్న, కిషన్, గొడుగు బిక్షపతి, పోకల శంకర్, జిల్లా కనకయ్య, అక్బర్, ఆయా గ్రామాల గ్రామశాఖల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని బూరుగుమల్ల గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు చింతల శ్రీనివాస్‌ను వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావులు వేరువేరుగా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇందిరా జితేందర్‌రెడ్డి, దౌలత్‌నగర్ సర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లు, పర్వతగిరి ఎంపీటీసీ మాడుగులరాజు, ఉపసర్పంచ్ రంగుజనార్ధన్, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు రంగు కుమార్, గ్రామ అధ్యక్షుడు మెరుగు వెంకన్న, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, బూర శ్యామ్, ముంజ శ్రవణ్, బోట్ల మధు, కోరుకొండ రాజు, బైరీ అశోక్, మహిళ నాయకురాలు శనిగరం శశిరేఖ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని దేవిలాల్ తండాకు చెందిన లైన్‌మెన్ బానోతు రమేష్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపి టిసి మాడుగుల రాజు ఉప సర్పంచ్ రంగు జనార్ధన్,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిసారించాలి

జీడబ్ల్యుఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా





నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిసారించి తగుచర్యలు తీసుకోవాలని జీడబ్ల్యుఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. బాలసముద్రంలో గల వెహికిల్ షెడ్ ను కమీషనర్ క్షేత్ర స్థాయిలో మంగళ వారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆటో డ్రైవర్‌లతో మాట్లాడిన కమీషనర్ చెత్త తరలించే క్రమంలో వాహనంలో చెత్త వేశాకపై నుండి తప్పనిసరిగా కవర్ కప్పితరలించాలని, వాహన హాజరును క్రమం తప్పకుండా నమోదు చేయాలని, టిప్పర్ వాహనాలు ఎక్కువ మొత్తంలో ట్రిప్పులు చేస్తూ చెత్త తరలింపు చేపట్టాలని కమీషనర్ అన్నారు. అంతకు ముందు వరంగల్ లోని తుమ్మలకుంట, చిన్న వడ్డేపల్లి చెరువు, సాయిగణేష్‌కాలనీ, బాలాజీ జంక్షన్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఆటోనగర్‌లో ముంపునకు గురయ్యే ప్రాంతాలను పరిశీలించిన కమీషనర్ తగు చర్యలు చేపట్టాలని, ఇదే ప్రాంతంలో గల పెద్దమోరిలో ఆయిల్ బాల్స్ వేయించాలని బయాలజీస్ట్‌ను ఆదేశించారు.భవన నిర్మాణ అనుమతుల నిమిత్తం హన్మకొండలోని నయీంనగర్ ప్రాంతంలో గల జుడియో షాపింగ్ సెంటర్‌లో సెల్లార్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఇక్కడ గార్బేజ్ తరలింపు చేపట్టాలని అన్నారు. పోచమ్మకుంట, సీఎస్ఆర్ గార్డెన్ ప్రాంతంలో నిర్మించిన అపార్ట్‌మెంట్‌ను కొలతలను వేసి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ జోషి, ఎస్ఈ కష్టారావు, సిటీ ప్లానర్ వెంకన్న, ఇన్చార్జ్ సీఎంహెచ్‌ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, బయలజిస్ట్ మాధవ రెడ్డి,ఈఈ శ్రీనివాస్,ఏసీపీ శ్రీనివాస్, డీఈ సారంగం, శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, ఏఈలు కార్తీక్‌రెడ్డి, సతీష్, సౌజ న్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు మిశ్రీన్ సుల్తానా



నవతెలంగాణ-హనుమకొండ

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించివిద్యార్థులకు న్యాయంచేయాలనిఎస్ ఎఫ్ ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు మిశ్రీన్ సుల్తానా అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా జిల్లా కమిటీ మంగళవారం హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ పాఠశాలలో ఉన్నటువంటిసదుపాయాలనుతెలుసుకుంటూ,రావాల్సినటువంటి యూనిఫాంలో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్ లు వాటి వివరాలు సేకరిస్తూ ఓసర్వే చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు మిశ్రీన్ సుల్తానా విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభించి 20 రోజులు గడుస్తున్నప్పటికీ పుస్తకాలు అన్ని అందించకుండా మన ఊరు మనబడి కార్యక్రమాల పేరుతో పాఠశాలలో కొత్త నిర్మాణాలు సగంలోనే చేసి ఆపివేయడం జరిగిందని నోటుపుస్తకాలు ఈ విద్యా సంవత్సరం నుండి అందిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ జిల్లావ్యాప్తంగా కనీసం 10 పాఠశాలల్లో కూడా పూర్తిగా పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదని అంతేకాకుండా తాగునీటి వ్యవస్థ ఏ పాఠశాలలో కూడా సక్రమంగా నిర్వహించడం లేదని విద్యార్థులందరికీ సరిపడా మరుగుదొడ్లు లేవని, స్కావెంజర్ పోస్టులను ఇంకాభర్తీ చేయలేదని ఆమె విమర్శించారు.

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు కంప్యూటర్ విద్య తప్పనిసరి అవసరమని తెలిసినప్పటికీ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ఎందుకు కృషి చేయట్లేదని విద్యార్థులతో తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థుల మానసిక శారీరక పెరుగుదల కోసం క్రీడలు తప్పనిసరి అయినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం స్పోర్ట్స్ కిట్ కి సంబంధించినటువంటి నిధులు కేటాయించటంలేదని అది కాకుండా అమ్మాయిలకు ప్రత్యేకంగా వారి వ్యక్తిగత అవసరాలకు సంబంధించిన కిట్లను కూడా కేటాయించడం లేదని దుయ్యబట్టారు.

ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలోనే సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు.

శాస్త్రీయ ఫలితాలతో సమాజానికి ప్రయోజనం కలగాలి

కాకతీయ యూనివర్శిటీ వీసీ ఆచార్య తాటికొండ రమేష్



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

శాస్త్రీయ ఫలితాల ద్వారా సమాజానికి ప్రయోజనం చేకూరాలని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ బయో టెక్నాలజీ విభాగం, యునైటెడ్ కింగ్‌డం, వేల్స్, అబెర్యస్త్వుత్ యూనివర్సిటీ సహకారంతో నిర్వహిస్తున్న మూడురోజుల అంతర్జాతీయ సదస్సు 'ప్లాంట్ బయో టెక్నాలజీ అండ్ జీనోమ్ ఎడిటింగ్' అంశంపై ఆచా ర్యులు ఎ.సదానందం అధ్యక్షతన నిర్వహించిన ప్రా రంభసమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థు లు, పరిశోధకులు, అధ్యా పకులను ఉద్దేశించి ప్రసం గించారు. హరితవిప్లవం తో దేశంలో ఆహార కొరతతీరిందన్నారు. జన్యు సవరణ (జీనోమ్ ఎడిటింగ్)తో నూతన వంగడాల ఉత్పత్తి పెరుగుదలసాధ్యం, సాంకేతిక పరిజ్ఞానం ప్లాంట్‌బయో టెక్నాలజీతో ఉత్పాద కత, పోషక విలువల పెరుగుదల జరిగింది అన్నారు, జన్యుసవరణ ద్వారాజన్యు సంబంధిత వ్యాధుల తగ్గింపు, తొలగింపు సాధ్యమన్నారు. దీని ద్వారా దేశంలో ఆకలి కేకలను, పోషక ఆహారలోపాలు భవిష్యత్ లోతగ్గించండానికి సాధ్యపడుతుందన్నారు. మరిన్ని జాగ్రత్తలతో జన్యుసవరణను అమలు చేసినట్లైతే మానవ అభివృద్ధి, సంక్షేమం సాధ్య పడుతుంది అన్నారు.

ఈ సదస్సులో "జీనోమ్ ఎడిటింగ్ రెవల్యూషన్ ఇన్ లైఫ్ సైన్సు" అనే అంశం పై కీలక ఉపన్యాసం చేసిన అమెరిక సంయుక్త రాష్ట్రాల జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య శ్రీని వాసన్ చంద్రసేగరాన్ మాట్లాడుతూ దేశం లో చాపకింద నీరుల ఉన్న 'సికిలెసెల్ అనిమియా' సరిచేయడానికి, తగ్గించడానికి, చికిత్స చేయడానికి జీనోమ్ ఎడిటింగ్ ఉపయోగ పడుతుందన్నారు, కూరగాయలు ముఖ్యంగా రోజు వారి వినియోగించే టమాటో సైజు, పోషక విలువలు పెంచడానికి దోహద పడుతుంది అన్నారు, జీనోమ్ మార్పిడి (జెనిటిక్ ఇంజనీరింగ్) ద్వార బీటీ కాటన్ తయారు అయింది, కాని ఈపద్ధతిని ఈ ఐరోపా, ఇతర దేశాలు ఉపయోగించలేదు, కానీ జీనోమ్ ఎడిటింగ్ పద్ధతి ద్వారా ఎటువంటి నష్టాలూ రావు అని తెలియచేసారు. ఈపద్ధతి ద్వార కూరగాయలు, పండ్లు ఆక్సీకరణ న చెందకుండా చేయవచ్చు అన్నారు, ముందు ముందు జీనోమ్ ఎడిటింగ్ టెక్నాలజీ తో మరింత మందికి వ్యాక్సిన్ లను పండ్లు, కూరగాయల ద్వార అందచేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో 'ప్లాంట్ బయో టెక్నాలజీ అండ్ జీనోమ్ ఎడిటింగ్' సావనీర్‌ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగుకు శ్రీకారం.. సాగు పనుల్లో రైతులు నిమగ్నం

చదునవుతున్న దుక్కులు-వానల మీదనే గంపెడాశలు



నవతెలంగాణ-చెన్నారావుపేట

ఖరీఫ్ సాగుకు రైతులు శ్రీకారం చుట్టారు. వ్యవసాయ పనులలో నిమగ్నమై దుక్కులు చదును చేసుకుంటున్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా వర్షాలు సకాలంలో కురుస్తాయని ఆశతో రైతులు దుక్కులు చదును చేయించి విత్తనాలు విత్తేందుకు సిద్ధం అవుతున్నారు. మండలంలో ఎక్కువ గా పత్తి, వరి, మొక్కజొన్న పంటలు పండిస్తారు. అకాల వర్షంతో తీవ్రంగా పంటలు నష్టపోయాయి, దీంతో రైతు ఆశలు అడియాశలు అయ్యాయి

ఈసారైనా అనుకూలంగా వర్షాలు కురుస్తాయని గంపెడాశలతో రైతులు ఎదురుచూస్తున్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి ఎంతో ఆశతో వ్యవసాయం చేసిన రైతులకు పకతి అనుకూలించగా అప్పుల ఊబిలో చిక్కుకుపోతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాదైనా వర్షాలు అనుకూలంగా పడి పంట దిగుబడులు ఆశించిన స్థాయిలో వస్తే అప్పులు కట్టుకోవచ్చని ఉద్దేశంతో ముందడుగు వేస్తున్నారు. ముందస్తుగా జూన్‌మాసంలో వర్షాలు కురిస్తే అదునునాటికి అన్నివిధాల సిద్ధంగా ఉండాలని ఉద్దేశంతో సాగుపనులను ముమ్మరం చేస్తున్నారు.

ఎంతో ఆశతో ఖరీఫ్ సాగుకు శ్రీకారం చుట్టిన రైతులకు ఈ ఏడాది పంటలు బాగాపండి లాభాల బాటలో నడవాలని మనమందరం ఆశిద్దాం..

పదోన్నతితో పాటు బాధ్యతలు పెరుగుతాయి

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్



నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వోద్యోగులకు పదోన్నతులతోపాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇన్‌స్పెక్టర్లుగా పనిచేస్తూ ఇటీవల ఏసీపీలుగా పదోన్నతులు పొందిన పోలీస్ అధికారులు జనార్ధన్‌రెడ్డి, రమేష్‌కుమార్, విజయకుమార్, సతీష్‌బాబులు మంగళవారం సీపీ కమిషనరేట్ కార్యాలయములో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్‌కమిషనర్ అధికారులకు అభినందనలు తెలియజేసి పలు సూచనలు చేస్తూ పదోన్నతి అనేది ఒకప్రతీ ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో ఒకమైలురాయి వంటింది. ముఖ్యంగా పోలీసులు మరింత బాధ్యాయుతంగా విధులు నిర్వర్తించాలని, పోలీస్‌శాఖలోపనిచేస్తూ ఎన్నో ఏళ్ళుగా ప్రజా సంరక్షణ కోసంఅవిశ్రాంతంగా చేసినకృషికి ఈ పదోన్నతులు గొప్ప గుర్తింపన్నారు.

నిరాహార దీక్షను జయప్రదం చేయండి

ఏఐఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున



నవతెలంగాణ-మట్టెవాడ

విద్యారంగసమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో బుధవారం ఉదయం 10 గంటలకు ఏకశిలాపార్కువద్ద జరిగే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డంనాగార్జున పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009లో తీసుకువచ్చిన విద్యాహక్కు చట్టం ప్రకారం కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో పేదబడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజులో 25శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని, అదేవిధంగా జర్నలిస్టుల పిల్లలకి 50శాతం ఫీజుమాఫీ కల్పించాలని, ఎలాంటి అనుమతి లేకుండా అడ్మిషన్ తీసుకొని పాఠశాలలు నడిపిస్తున్నటువంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకొని వాటిని సీజ్ చేయాలని, ప్రైవేట్ పాఠశాలల్లో బుక్స్ స్టాల్స్ ను నియంత్రించి చర్యలు తీసుకోవాలనీ. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి కనీస అవసరాలైనా మరుగుదొడ్లు మంచినీరు బెంచీలు కరెంటు తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలనీ, ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, నాన్ టీచింగ్, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని ప్రధాన డిమాండ్లతో నిరాహార దీక్ష చేయడం జరుగుతుందని అన్నారు. నేటి ఏకశిలా పార్కు వద్ద నిరాహార దీక్షకు అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రోడ్డు ప్రమాద నివారణకు భారీకేడ్లు : ఏసీపీ



నవతెలంగాణ-పరకాల

తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ సూచనల మేరకు మంగళవారం పట్టణంలోని సమస్యాత్మక, ప్రమాదాల ప్రాంతాల్లో ప్రమాదాల నియంత్రణచోట 12 భారీకేడ్లను ఏర్పాటు చేసినట్లు ఏసీపీ శివరామయ్య తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, వెల్లంపల్లి రోడ్డు, కామారెడ్డిపల్లె, పరకాల, నాగారం డిపో మూలమలుపులతో 12 చోట్లను గుర్తించి భారీగేట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా ప్రమాదాల నియంత్రణలో ఎక్కడైతే సీసీ కెమెరాలు ఏర్పాటు, మూలమలుపుల వద్ద ప్రమాదాల నియంత్రణకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ రేగురు జైపాల్‌రెడ్డి, సిఐ కిషన్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, స్థానిక కౌన్సిలర్లులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో రైతులకు న్యాయం

ఎస్సై జోక్యంతో సద్దుమణిగిన వివాదం



నవతెలంగాణ-శాయంపేట

వరిధాన్యంలో కోతలు విధిస్తున్నారని రైతుల ఫిర్యాదు మేరకు ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు ఏపీఎం శ్రీధర్ రెడ్డిల సమక్షంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడి ఎట్టకేలకు సమస్యను పరిష్కరించారు. దీంతో పోలీస్ స్టేషన్‌లో రైతులకు న్యాయం జరిగింది. రైస్‌మిల్లర్లు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కుమ్మక్కై తూకం వేసిన వరిధాన్యం బస్తాలలో కోత విధిస్తున్నారని, కేంద్రం నిర్వాహకులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని 50 మంది రైతులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు మంగళవారం ఏపీఎం శ్రీధర్ రెడ్డి సమక్షంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులతోచర్చలు జరిపారు. రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తమ తమ బాధలను చెప్పుకున్నారు. రెండు గంటల పాటు సాగిన వాదనల అనంతరం ట్రక్‌షీట్ జిరాక్స్ కాపీలను రైతులకు అందజేయాలని ఎస్సై ఆదేశించారు. కేంద్రం నిర్వాహకులు రైతులు ధాన్యం దిగుమతి చేసుకున్న రైస్ మిల్లుల యజమాన్యంతో మాట్లాడాలని, కోతలు విధిస్తే రైస్ మిల్లులపై కేసులు పెడతామని ఎస్సై తెలిపారు. ఏపీఎం శ్రీధర్ రెడ్డి సివీల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్, జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధాన్యం వివరాలు ట్యాబ్ లో నమోదు చేయడానికి చివరి రోజు కావడంతో రైస్ మిల్లర్లు ధాన్యంలో విధించిన కోతలు రైతులందరికీ సమానంగా బస్తాకు 43 1/2 కిలోల తూకంతో 40మంది రైతులందరికీ ట్యాబ్‌లో ధాన్యం బస్తాల వివరాలు నమోదు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు.

ట్యాబ్‌లో ధాన్యం వివరాల నమోదుకు చివరి రోజు కావడంతో రైతులు అంగీకారం తెలిపారు. అధికారుల ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ట్యాబ్‌లో వివరాలను నమోదు చేయడంలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయి. ఎట్టకేలకు రైతుల సమస్య పరిష్కారం కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL,
ARB.NO. 387 OF 2022

Between:
M/s.Margadarsi Chit Fund Pvt. Ltd., Warangal Branch ... Disputant
And
MS.E.MADHAVI & Others ...Opponents

To
Opp.No.3. TALLAM SRINIVAS, S/o. Buchi Narayana, Age: 56 Years, Prop: M/s.Jaya Sai Thirumala Agencies, Opp: Bus Stand, Warangal. R/o. H.No.8-7-60, Girmajipeta, Warangal.
Opp.No.5. PANNALA RAVI, S/o. Narsaiah, Age: 37 Years, Prop: M/s. Narsimha Reddy Fertilizers, Raghunathpally, Dist: Jangaon. R/o. H.No.2-11, Dasannagudem, Mdl: Raghunathpally, Dist: Jangaon.

Take notice that the above dispute is filed against you and others for recovery of money, suit claim of **Rs.50,974/-** several times notices were issued to you. But you have failed to receive the same the above dispute is posted on **07-07-2023** for your appearance on that day you have to appeare in person at **11.00 AM** Before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-partee.

Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL
ARB.NO. 53 OF 2021

Between:
M/s.Margadarsi Chit Fund Pvt. Ltd., Warangal Branch ...Disputant
And
MS.K.SOUMYA & Others ...Opponents

To
Opp.No.5. KASHETTI PADMA, W/o. K.Sharabhalingam, Age: 62 Years, Occ: Land Lady, R/o.H.No. 1-7/1, 1st Ward, Chennaraopet, Ameenabad, Warangal.
Opp.No.6. KONDARI SRINIVAS RAO, S/o.K.Sanjeev Rao, Age: 47 Years, W/as.Panchayath Secretary, O/o.M.P.D.O, M.P.P, Chennaraopet, Warangal. R/o.H.No.1- 97, Opp: S.B.I, Main Road, Narsampet, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money, suit claim of **Rs.2,74,986/-** several times notices were issued to you. But you have failed to receive the same the above dispute is posted on **07-07-2023** for your appearance on that day you have to appeare in person at **11.00 AM** Before the Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-partee.

Sd/ DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR WARANGAL.

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JANGAON
O.S.NO. 17 OF 2022

Between:
Meka Venkateshwarlu ...Plaintiff
And
Ch. Aruna Reddy & others ...Defendants

To
(D-3) ARRA NIRANJAN, S/o. Ramanna, Age: 54 years, Occu: Agriculture, R/o. H.No. 2-12-350, Vidyaranyapuri, Hanumakonda City & District.

Please take notice that the above said plaintiff has filed the above suit for Declaration of Title & Permanent Injunction, vide O.S.No. 17 of 2022 and the above suit was posted to 13-07-2023 at 10.30a.m. for your appearance before this Hon'ble Court.

Therefore, you are hereby informed to appear before the Hon'ble court on 13-07-2023 at 10.30 a.m. without fail, either in person or through an advocate, failing which the matter will be decided in your absence.

// BY THE ORDER OF THE COURT //
SYED KHAJA QAMRUDDIN
ADVOCATE
1-1-976, Street No.11, Siddarthanagar, Kazipet, Hanamkonda. Cell: 76599 75306

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటాం : నల్గొండ రమేష్



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ తూర్పునియోజకవర్గంలో కొండా దంపతుల నాయకత్వంలో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని పిసిసి ప్రతినిధి నల్గొండ రమేష్ అన్నారు. మంగళవారం కాశిబుగ్గలో ఏర్పాటు చేసిన సమావేశంలో నల్గొండ రమేష్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో కొందరు కోవర్టులుగా మారి గ్రూపులు కడుతున్నారని వారి వ్యవహార శైలిని అధిష్టానం దష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సిటీ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా స్వప్న గౌడ్, వరంగల్‌సిటీ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా నారగోని స్వప్న మురళిగౌడ్ నియామితులయ్యారు. ఈమేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా స్వప్నగౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి అప్పగించిన కొండా దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే ఎన్నికల్లో తూర్పు నుండి కొండా దంపతుల గెలుపుకోసం కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల ప్రకాష్, బీమగాని సౌజన్య, బొట్ల సదానందం, మారేడు నర్సయ్య, దాసరి రాజేష్, కిషోర్, రేణికుంట్ల శివ, సంపత్, బత్తుల వినోద్, లవన్ కుమార్, సందీప్, రవీందర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి : ఆర్డీఓ ఎల్.రమేష్

నవతెలంగాణ-తొర్రూరు



.జూలై 1న జరిగే గ్రూపు-4 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీవో ఎల్.రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక ఆర్యభట్ట హైస్కూల్లో ఇన్విజిలేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీవో రమేష్ మాట్లాడుతూ తొర్రూరులో 10 సెంటర్లు, మరిపెడలో ఆరు, నెల్లికుదురులో ఒకటి, దంతాలపల్లిలో ఒకటి మొత్తం 18 సెంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. అందుకు అవసరమైన అన్ని చర్యలను చేపడుతున్నామన్నారు. ఇన్విజిలేటర్లు నిర్వహించాల్సిన బాధ్యతలపై వివరించారు. పరీక్ష ఉదయం, సాయంత్రం నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు తహసిల్దార్ నాగేంద్రప్రసాద్, ఆర్యభట్ట స్కూల్ కరస్పాండెంట్ మధుకర్ రెడ్డి, ఇన్విజిలేటర్లు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం



ప్రభుత్వం కల్పించే సంక్షేమ కార్యక్రమాలు చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కత్తుల శ్రీపాల్ రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ ఆఫీస్ ఆఫ్ డెవలప్మెంట్ కమిషనర్ హ్యాండ్లూమ్స్ సహాయ సహకారాలతో హైదరాబాద్ వీవర్ సర్వీస్ సెంటర్ హెడ్ ఆఫ్ ఆఫీసర్ అరుణ్ కుమార్ అసిస్టెంట్ డైరెక్టర్ పూగ్గ లెంతి వీరి ఆధ్వర్యంలో సమర్థ ట్రైనింగ్ ప్రోగ్రామ్ గ్రామంలో ప్రారంభోత్సవం జరిగింది. ఈకార్యక్రమంలో ఈ ప్రోగ్రాంకు వీవర్ సర్వీస్ సెంటర్ తరపున పివై శ్రీనివాసులు, పద్మశాలి సభ్యులు, ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో మొత్తం 20 మంది ట్రైన్ ఇస్‌కి చేనేత శిక్షణ ఇవ్వబడుతుందని, శిక్షణ 45 రోజులు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలి

నవతెలంగాణ-కొత్తగూడ



యువకులందరూ చదువుతోపాటు క్రీడల్లో రాణించి భవిష్యత్ తరాలకు ఆదర్శంగానిలవాలని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ఎమ్మెల్యే సీతక్క తనయుడు సూర్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన మండలంలోని ఓటాయి, ముస్మి, గాంధీనగర్, బురుగుగుంపు గ్రామాల యువకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వారికి వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ అవసరం వచ్చినా తనని సంప్రదించాలని యువకులకు సూచించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని మన ఉద్యోగాలను సాధించుకుందాం అన్నారు. యువకులే దేశానికి వెన్నుముక అని, యువకులే ముందుండి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని యువకులను కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి, ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు భానోత్ వినోద్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు జగన్ మోహన్ రెడ్డి, నరేందర్, కాంగ్రెస్ పార్టీనాయకులు వెలుదండి వేణు, పాకాల స్వామి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్స్ దందా...?

ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్స్ యజమాన్యం...!
యూనిఫార్మర్స్, బుక్స్, స్టడీ మెటీరియల్ అదనం...!
దోపిడికి సహకరిస్తున్న సంబంధిత అధికారులు...
సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్



నవతెలంగాణ-నరసింహులపేట

దోర్నకల్ నియోజకవర్గం అన్ని మండలాలలో ప్రైవేట్ స్కూల్స్ లో అధిక ఫీజులను నియంత్రించాలని సిపిఎం.కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ డిమాండ్ చేశారు మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ, ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా మండల విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలన్నారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టి పోయిన ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాల వారి కొందరు పెద్ద తలలు సహకారంతో విద్యార్థులను దోచుకోవడమే ప్రధాన ఎజెండాగా సాగిపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగయ్యే పోతుండడంతో. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ విద్యాసంస్థల వైపు దష్టి సారిస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్తుకు లక్షలకు లక్షలు అప్పో, సోప్పో చేసి తలలు తాకట్టు పెట్టి ఉన్న ఆస్తులు సైతం అమ్ముకునే ఫీజులు కడుతున్నారు.ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల వారు ఇటు ప్రభుత్వ నిబంధనలకు అటు మానుసీయ విలువలకు తిలోదకాలు ఇస్తూ, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటూ అక్రమ సంపాదన వైపే మొగ్గు చూపుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల చట్టం ప్రకారం ఫీజులు వసూలు చేయాలని ఎంఈవో చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. కార్యక్రమంలో సోమిరెడ్డి. బక్కయ్య. రాజు. వీరన్న పాల్గొన్నారు.

సీఐని కలిసిన కేవీపీఎస్ నాయకులు

నవతెలంగా-నర్సింహులపేట



మండలంలో స్థానికంగా సబ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న మంగిలాల్ ఇటీవల సర్కిల్ ఇన్స్పెక్టర్గా పదోన్నతి పొందిన సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో కలిసి సాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అధ్యక్ష కార్యదర్శులు కురంది సురేష్, మందుల యాకూబ్ పాల్గొన్నారు.

హామీలపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తాం

నవతెలంగాణ-నరసింహులపేట

రాబోయేరోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే తెలంగాణ రైతాంగానికి అందించబోయే హామీలు-రైతు సంక్షేమ పథకాలు తదితర అంశాలపైరైతు డిక్లరేషన్ హామీలైనరైతులకు రూ.2 లక్షల రుణమాఫీ రైతులకు-కౌలురైతులకు ఎకరాకు 15 వేల పెట్టుబడి సాయం అందిస్తుందని కాంగ్రెస్ ఉపసర్పంచ్ రాజేందర్ అన్నారు.మంగళవారం మండలంలోని పెద్ద నాగారం గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమిలేని నిరుపేదలకు(రైతు కూలీలకు) ప్రతిఏడాదికి రూ.12000బి ధరణి పోర్టల్ రద్దు -సరికొత్త రెవెన్యూ చట్టం అమలకు శ్రీకారం రైతు కమీషన్‌తో పాటుగా-రైతులందరికీ హెల్త్ భీమా కార్డులు అందజేత ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే కలిపి పెన్షన్ రూ.5000/ ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షల ఆర్థికసాయం.అడబిడ్డలకు రూ.500 లకే గ్యాస్ సిలెండర్, తదితర అంశాలపై స్థానిక రైతులు-చిరు వ్యాపారవేత్తలతో నేతృత్వంలో చర్చించడం జరిగింది.తెలంగాణ అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వడంతో పాటు తల్లిదండ్రులకు లేదా భార్యకు నెలకు రూ.25 వేల చొప్పున అమరవీరుల గౌరవ పెన్షన్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయనున్నట్టుగా చెప్పారుబిఎలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లుగా తెలిపారు. యువతీ యువకులకు ఎన్నో రకాల ప్రయోజనాలు చేకూరే యూత్ డిక్లరేషన్‌ను ప్రతి ఒక్కరికీ బూత్ స్థాయిలో చేరే విధంగా చూడాలని కోరారు. ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని డోర్నకల్ నియోజకవర్గంలో అధిక మెజార్టీతో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

సత్యనారాయణ సేవలు చిరస్మరణీయం


నవతెలంగాణ-కొత్తగూడ



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాళ్ల బండి సత్యనారాయణ చేసిన సేవలు, పార్టీ అభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయంగా నిలిచే ఉంటాయని తెలుగుదేశం పార్టీ మహబూబాద్ పార్లమెంట్ కమిటీ అధ్యక్షులు కొండపల్లి రామచందర్ రావు అన్నారు.మంగళవారం మండలంలోని కొత్తపెల్లి గ్రామంలోని సత్యనారాయణ ఇంటికి చేరుకొని టిడిపి నాయకులు రాళ్ల బండి సత్యనారాయణ పార్థివ దేహం పై తెలుగుదేశం జెండాతో పాటు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి తక్షణ ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టకాలంలోను పార్టీని వీడకుండా అహర్నిశలు పార్టీ కోసం పనిచేస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కార్యక్రమాలను రూపొందిస్తూ నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు మతి చెందడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని అన్నారు. సత్యనారాయణ కుటుంబానికి అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు. ఆయన వెంట టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గట్టి సుధాకర్, టిడిపి జిల్లా నాయకులు బద్రు నాయక్, లక్ష్మణ్ నాయక్, ఉద్యోగ సంఘం నాయకులు కల్తీ ఎల్లయ్య, టిడిపి మహబూబాబాద్ పట్టణ కమిటి అధ్యక్షులు శ్రీనివాస్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు హరికష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలి

నవతెలంగాణ-కొత్తగూడ



పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని డిఎస్పి రమణబాబు అన్నారు. మంగళవారంమండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. సిఆర్పిఎఫ్, పోలీస్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మాట్లాడుతూ వారిలో కాన్ఫిడెన్స్ డెవలప్ అయ్యే విధంగా ధైర్యాన్ని కల్పించాలన్నారు. గ్రామాలను సందర్శిస్తూ ప్రజలను మోటివేట్ చేస్తూ ఎప్పటికప్పుడు మావోయిస్టు సమాచారాన్ని సేకరిస్తూ ప్రభావంతంగా పనిచేయాలని సూచించారు. ఆయన వెంట కొత్తగూడ ఎస్ఐ నగేష్, గంగారం ఎస్సై ఉపేందర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ హత్యకు మాకు ఏలాంటి సంబంధం లేదు

గంగం సతీష్ రెడ్డి సర్పంచుల ఫోరం బచ్చన్నపేట మండలాధ్యక్షులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



రిటైర్డ్ ఎంపీడీవో రామకష్ణయ్య కిడ్నాప్, హత్యకు సంబంధించిన విషయంలో వారి కుటుంబ సభ్యులకు నా యొక్క ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను ఒక కుటుంబ పెద్దను కోల్పోయినప్పుడు ఆ కుటుంబ సభ్యులకు ఎంత బాధ ఉంటుందో ఈ ఘటనకు సంబంధం లేకుండా నన్ను ఇరికిచ్చే ప్రయత్నంలో నాకు నా కుటుంబ సభ్యులకు కూడా అంతే బాధ కలుగుతుందన్నారు. రిటైర్డ్ ఎంపీడీవో రామకృష్ణయ్యకు నాకు ఎలాంటి పరిచయం లేదు. ఇది కేవలము ఆత్యా నేరం అంగీకరించిన వ్యక్తి యొక్క సొంత భూమి వివాదాల కారణమని మండలంలోని ప్రజలందరికీ తెలుసు అన్నారు. నాకు అతనికి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఎలాంటి విభేదాలు కానీ సంబంధాలు కానీ లేవన్నారు.హత్యని నేనే చేయించానని అనడం విడ్డూరంగా అనిపిస్తుంది అవసరమైతే కొడవటూరు స్వయంభు సిద్దేశ్వర స్వామి మొదటి మెట్టు వద్ద అడుక్కొని తింటాను తప్ప ఇలాంటి వ్యక్తిత్వం గానీ ఆలోచన సరళి గానీ నా మనసులోనే ఉండదన్నారు.ఇది కేవలం నాపైన ఉన్న అక్కసుతో మండల పరిధిలో నాకు వస్తున్న ప్రజాధారణ చూసి జిల్లాలో నాకు నా గ్రామ పంచాయతీకి వస్తున్న అవార్డులను చూసి ఓర్వలేక కొందరు గిట్టని అసూయపరులు దివంగత రామకృష్ణయ్య కుటుంబ సభ్యులను తప్పుదారి పట్టించి నాపై తప్పుడు, సంబంధంలేని ఆరోపణ చేయిస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారనీ ఆవేదన వెలిబుచ్చారు. నాపై వచ్చిన ఆరోపణలకు పోలీసు విచారణకు పూర్తిగా సహకరిస్తున్న అని తెలిపారు. నారాయణపురం సర్పంచ్ రవీందర్ రెడ్డి ఇంటి వద్ద జరిగిన విందు కార్యక్రమంలో రామకృష్ణయ్యను చంపితే నేను డబ్బులు ఇస్తానని అన్నానని తప్పుడు ఆరోపణల్ను చేస్తున్నారన్నారు. అసలు ఆ చోట అలాంటి ప్రస్తావన ఏది రాలేదని నాపై అక్క తోనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం కొంతమంది పని కట్టుకొని ప్రజలని అయోమయానికి గురిచేయాలనే ఉద్దేశంతో చట్టంలోని లోసుగులను అడ్డం పెట్టుకొని బ్లాక్ మెయిల్ చేస్తూ రామకృష్ణయ్య కుటుంబ సభ్యులను తప్పుదోవ పట్టిస్తున్న వారందరిపై నేను కూడా న్యాయపోరాటం చేస్తానని వీరందరిపై స్థానిక పోలీస్ స్టేషన్లో హెూం శాఖ మంత్రి కి ఫిర్యాదు చేస్తానని ఈ విధంగా ఆయన తెలిపారు. గిట్టని వారిని ఒక్కొక్కరుగా రామకృష్ణయ్య కుటుంబ సభ్యుల పక్కన చేరి తప్పుడు సమాచారం ఇచ్చుకుంటూ సుమారు 45 మంది మీద ఫిర్యాదు చేసినట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. ఇకనైనా ఈ తప్పుడు ఆరోపణలు మానుకొని నిజంగా రామకృష్ణయ్య హత్యకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సంబంధం ఉన్న మరియు సహకరించిన ప్రతి ఒక్కరిని విచారణ చేసి చట్టరీత్య శిక్షించాలని సంబంధిత అధికారులను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. వీరి వెంట నారాయణపురం సర్పంచ్ మాసాపేట రవీందర్ రెడ్డి, బచ్చన్నపేట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, పడమటి కేశవాపూర్ సర్పంచ్ గిద్దల రమేష, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణ చందర్, మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజ్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే : మురళీ నాయక్

నవతెలంగాణ-గూడూరు

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని మహబూబాబాద్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని ఊట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని సరస్వతినగర్‌లో గడపగడపకు పర్యటించి నిరుపేద కుటుంబాలను కలిసి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సొంత ఇండ్ల నిర్మాణానికి 5.లక్షల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని వారికి ధైర్యం కల్పించి భరోసా కల్పించారు తదుపరి ఉట్ల గ్రామ పంచాయతీలోని లింగాల చంద్రయ్య కుమారుడు వెంకటేష్ అనారోగ్యానికి గురికాగా పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సహాయ కారదర్శి అరె వీరస్వామి, పూజారి శంకర్, చీకటి శీనువాస్,గూడూరు మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు హెచ్ శివ,పొనుగోడు గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్యం లక్ష్మీనారాయణ, వాసం వీరస్వామి,కుంజ సమ్మయ్య, బుర్కా బుచ్చి, రాములు గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్

నవతెలంగాణ-గూడూరు



గూడూరు యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మండలంలోని కొత్తగూడ, గూడూరు, గంగారం బయ్యారం మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు గూడూర్ మండలంలో రిజర్వ్ బ్యాంకు ఆర్థిక పై క్విజ్ ప్రోగ్రాం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నోడల్ ఆఫీసర్ భన్సిలాల్ హాజరై మాట్లాడుతూ బ్యాంకింగ్ ఆర్థిక లావాదేవీలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలనిసూచించారు. విద్యార్థులకు అవగాహన పెంపొందించడం కోసమే ఆర్.బి.ఐ ఆల్ ఇండియాలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా మండలంలో క్విజ్ నిర్వహించామన్నారు. వివిధ పాఠశాలల నుంచి పాల్గొన్న ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి బహుమతి పొందిన అయోధ్య పురం పాఠశాల విద్యార్థులు జ్యోతి, నవీన్, రెండవ బహుమతి పొందిన బయ్యారం మండలం ఉప్పలపాడుకు చెందిన విద్యార్థులు సాత్విక, అనూషకు, మూడవ బహుమతి గూడూరు మండల బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన స్వింకిత, రచనకు ప్రశంస పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీదేవి, తీగలవేణి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు చీర బిక్షపతి, జడ్పీ బాలుర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కాంతారావు,వివిధ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

ఎస్‌బీఐ బ్యాంక్ ప్రతిభా పరీక్షలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం (విలేజ్)లో ఎస్‌బీఐ బ్యాంక్ వారు విద్యార్థులకు బ్యాంకింగ్, ఆర్థిక అంశాల పైన ప్రతిభ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలో దాదాపు12 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో జెడ్పీహెచ్ఎస్ కేసముద్రం విద్యా ర్థులు ఆశ్రీత, ప్రణయ్ రెండవ బహుమతి 4000 రూపాయలు సర్టిఫికెట్ గెల్చు కున్నారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్, ప్రధాన ఉపాధ్యాయులు కోత్త జగ న్మోహన్ రెడ్డి, బండారు నరేందర్, విద్యార్థులను అభినందించారు.

ఎస్‌బీఐ బ్యాంక్ అధ్వర్యంలో క్విజ్ పోటీలు

నవతెలంగాణ-గార్ల



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్ బిఐ) ఫైనాన్షియల్ లిటరసీ అవేర్నెస్ ప్రోగ్రాం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్ బిఐ) సహకారంతో గార్ల, బయ్యారం మండలాలకు చెందిన హైస్కూల్ స్థాయి విద్యార్థులకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం క్విజ్ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు పోటీ పరీక్షలపై పోటీతత్వం అలవర్చడం, బ్యాంకు లావాదేవీల పట్ల అవగాహన కలిగించడమే కోసం క్విజ్ పోటిలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు ఎండి. మొనిద్దీన్, పి. వరుణ్, రెండవ బహుమతి బయ్యారం మండలానికి చెందిన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు జి.మనోజ్ కుమార్, ఎస్ కె.రెహమాన్, శాన్వయ్, తృతీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముల్కనూరుకు చెందిన విద్యార్థులు జి.స్రవంతి, సిహెచ్. సమతలు సాధించారు. ఈ క్విజ్ కాంపిటీషన్ పాల్గొన్న విద్యార్థులకు ఒక్కొక్కరికి 250 చొప్పున రవాణా ఖర్చులు, ప్రశంస పత్రాలను అందజేశారు. మొదటి బహుమతి పొందిన విద్యార్థులకు 5000, రెండవ బహుమతి పొందిన విద్యార్థులకు 4000, మూడవ బహుమతి పొందిన విద్యార్థులకు 3000 చొప్పున బ్యాంకు ఖాతాల ద్వారా జమ చేస్తామని ఎస్ బి ఐ మేనేజర్ దిలీప్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అయా పాఠశాలల హెచ్‌యంలు ఎస్.వెంకటేశ్వర్లు,ఆర్.వెంకట్రావు, ఉపాధ్యాయులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర



మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడు తాండాల అయోధ్య భార్య తాండాల ఉపేంద్ర(56) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్లు గీత కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న గౌడ్, పెద్దవంగర మండల అధ్యక్షుడు అనపురం రవి గౌడ్, ఎరుకలి సమ్మయ్య గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గీత కార్మికుల కుటుంబాలకు సంఘం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు.

డిపో మేనేజర్‌కు వినతి పత్రం

నవతెలంగాణ-బచ్చన్నపేట

పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జనగామ డిపో నుండి బచ్చన్నపేట మండలం కేంద్రం నుండి పరిసర గ్రామాల నుండి సిద్ధిపేటకు బస్సులు తరలించాలని డిపో మేనేజర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ జోత్స్న సానుకూలంగా స్పందించారు. ఉదయం విద్యార్థుల కోసం జనగామ బస్‌ను, పూర్వపు ఆకునూర్ సాల్వాపూర్ పికెట్ బస్‌ను పునరుద్ధరించమని జనగామ నుండి సిద్ధిపేట వెళ్ళు బస్‌లలో రెండు బస్సులను బచ్చన్నపేట లింగంపల్లి, పడమటి కేశ్వాపూర్ చేర్యాల మీదుగా సిద్ధిపేట నడుపుటకు వినతి చేయగా సానుకూలంగా స్పందించి రేపటినుండి స్కూల్ పిల్లల బస్ పునరుద్ధరించి మిగతా వినతుల గురించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. వారికి మండల రైతు కో ఆర్డినేటర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, శశిధర్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ శ్రీనివాస్‌లు డిపోమేనేజర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

అధికారంలోకి తీసుకురావడం లక్ష్యం : సాంబయ్య

నవతెలంగాణ-రఘునాథపల్లి



దేశంలో రాష్ట్రంలో సుస్థిరత పాలన అందించే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నార. భవిష్యత్తు మనదే కష్టపడి పని చేయండి అని పిసిసి ప్రధాన కార్యదర్శి డి.సాంబయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు రామ్మూర్తి పిలుపు నిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కుటుంబ పాలన నుండి తెలంగాణను విముక్తి చేసేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాబోయే ఎన్నికల్లో అధికారాన్ని చేపట్టే లక్ష్యంగా పనిచేయాలని వారు పిలుపు నిచ్చారు. రాసలీల రాజయ్య అవినీతి అక్రమాలకు పాల్పడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మహిళల పట్ల అనుచిత వైఖ్యాలు చేస్తూ దినదినం ఆయన పట్ల వ్యతిరేకత ఏర్పడ్డదని ఆ యన వైఖరి పట్ల వ్యతిరేకతలని ఆయన వారు తెలిపారు. దళిత మహిళల నవ్యపై అక్రమంగా మాట్లాడడంతో పాటు వ్యభిచారులతో మాట్లాడేయడం బాధాకరమైన విషయం అన్నారు. రాబోయే ఎన్నికల్లో అధికారాన్ని చేపట్టే లక్ష్యంగా పని చేయాలని కాబోయే ప్రధాని రాహుల్ గాంధీని తెలంగాణ రాష్ట్రానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నా యకులు మహమ్మద్ ఇస్మాయిల్, వెంకట్ నాయక్, దుబ్బాక యాదగిరి, గుండా వెంకటయ్య, కడారి రవి, కడారి నాగేశ్వర్, సంపత్ రెడ్డి, వివిధ గ్రామాల నాయ కులు కార్యకర్తలు ప్రముఖులు పాల్గొన్నారు.

వికలాంగుల ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్

నవతెలంగాణ-మహబూబాబాద్



వికలాంగుల ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్ అని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్డి కాజా అన్నారు.మంగళవారం కొరవిలో హెలెన్ కెల్లర్ 142 జయంతిని సంఘం మండల అధ్యక్షురాలు రాడం గౌరమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాజా మాట్లాడుతూ వికలాంగుల కోసం హెలెన్ కెల్లర్ నిరంతరం కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రడం గౌరమ్మ, కర్నాటి మల్లికార్జున్, రడం సారయ్య, వీరన్న, రామడుగు జనార్ధన్ చారి, జంగల మోహన్ రావు, బండారి రాంబాయి, ఎం.సీతయ్య, కే.ఉమేష్, బుక్కా ఉప్పలయ్య తదితరులు పాలొన్నారు.

సంధ్యపై పెట్టిన ఉపా కేసును ఎత్తివేయాలి

నవతెలంగాణ-గార్ల



ప్రగతి శీల మహిళ సంఘం జాతీయ నాయకురాలు వి.సంధ్య పై అక్రమంగా పెట్టిన ఉపా కేసును ఎత్తి వేయాలని పివోడబ్ల్యూ జిల్లా నాయకురాలు యం.సైదమ్మ, మద్దివంచ సర్పంచ్ కుసిని బాబురావు అన్నారు. మండలంలోని మద్దివంచ గ్రామంలో 156 మంది ప్రజా సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని మంగళవారం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ముందుండి పని చేసిన సంధ్య మహిళా హక్కుల కోసం, ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడుతున్న సంధ్యతో మరికొందరిపై అక్రమంగా కేసు పెట్టడం వెనుక సియం కెసిఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. అరుణోదయ కళాకారిణి విమలక్క పై బనాయించిన అక్ర మ కేసును సంపూర్ణంగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు జి.భద్రయ్య, మల్లేశం, శ్రీరాములు, మహేష్ కుమార్, వెంకన్న, చంద్ర య్య, మహిళ సంఘం నాయకులు మల్లికాంబ, పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల భూములకు పట్టాలు ఇవ్వాలి

నవతెలంగాణ-గార్ల



మండలంలోని పుల్లూరు రెవెన్యూ పరిధిలో ఉన్న చిన్న బంజార పంచాయితీ కట్టుకుంట తండాకు చెందిన పేద గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. కట్టు కుండ తండాకు చెందిన పేద గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని న్యూ డెమోక్రసీ, ఏఐకేఎంఎస్ మండల కమిటీల ఆధ్వర్యంలో పట్టణ పురవీధులలో మంగళవారం ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాతల కంటే ముందు కాలం నుంచి సాగు చేసుకుంటూ జీవనోపాధిగా గడుపుతూ జీవిస్తున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వకపోవడం విచారకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పంచాయతీలో సుమారుగా 12 వందల ఎకరాలు సాగు చేసుకుంటున్న భూములకు గాను 1100 ఎకరాల భూములకు మాత్రమే అధికారులు పట్టాలు ఇచ్చారని మిగతా 100 ఎకరాలకు అధికారుల నిర్లక్ష్య మూలంగా పట్టాలు ఇవ్వలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇకనైనా అధికారులు పరిశీలించి మిగిలిన సాగు భూములకు రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని లేని యెడల అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ గిరిజన రైతులతో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని రెవెన్యూ అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎం వీరభద్రం, ఎం.మానియ, ఎస్.మనోహర్, గిరిజన రైతులు పంచిరామ్, మంగీలాల్,వెంకటేశ్వర్లు, బి.లక్ష్మ,టి. సునీత, సుమిత్ర, లక్ష్మీ, టి.వెంకటరామ్, రమేష్, సరిలాల్, హరిదాస్, తరుణ్, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల పై సందేహాలను...
నివృత్తి చేసుకోవాలి : కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో 1143 బ్యాలెట్ యూనిట్లు 886 కంట్రోల్ యూనిట్లు 870 వివిప్యాట్లు పరిశీలన కార్యక్రమం ఏర్పాటు చేసినందున ప్రజా ప్రతినిధులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. మంగళవారం ఈవీఎం గోడౌన్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పరిశీలన కార్యక్రమం ఏర్పాట్లను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులతో మాట్లాడుతూ ఈవీఎంల పరిశీలన కార్యక్రమం చేపట్టి నందున ప్రజా ప్రతినిధులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.పది రోజులపాటు జరిగే ఈ కార్యక్రమం ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి ప్రారంభిస్తున్నందున ప్రజా ప్రతినిధులు సకాలంలో విచ్చేసి పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ ఎన్నికల విభాగ తహసిల్దార్ రాఘవరెడ్డి, వివిధ పార్టీ ప్రతినిధులు బిఆర్ఎస్ ఎండి పాషా, కాంగ్రెస్ రజనీకాంత్, బిజెపి మల్లయ్య, సిపిఎం రాజమౌళి, సిపిఐ పెరుగు కుమార్, నవీన్, వైఎస్ఆర్సిపి రాములు, రెవెన్యూ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున పాఠశాల పై చర్యలు తీసుకోవాలి : డీఈవోకు వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్



విద్యా శాఖ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు అమ్మిన నాగార్జున పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల పట్ల మధు ,కేలోత్ సాయి కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఈవో రామారావుకి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పాఠ్య పుస్తకాలు అమ్మిన పాఠశాల పై చర్యలు తీసుకోకుండా ఎంఈవో ఫుల్ చంద్ చోద్యం చుస్తున్నారని అన్నారు. దానితో పాటు పాఠశాలలో ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు ఎంఈవోకి కాప్లెంట్ చేసిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అన్నారు.3, 5 తరగతికి రెండు తరగతుల నోట్ బుక్స్ ధర 9000గా అమ్ముతున్నారు. ప్రవేట్ పాఠశాల పై ఎన్ని కంప్లైంట్ ఇచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అన్నారు. తక్షణమే ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న నాగార్జున పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహయ కార్యదర్శి బానోత్ సింహద్రి, నాయకులు మహేష్, ప్రవీణ్, నవీన్ పాల్గొన్నారు.

కేసముద్రంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి : ఎంసీపీఐయూ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ ప్లే కార్డ్స్ ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంసిపిఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ కేసముద్రంలో అగ్ని ప్రమాదం కనుక జరుగుతే 18కిలోమీటర్ల దూరంలో ఉండబడిన మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి కేసముద్రం ఆ వాహనం వచ్చేవరకు కాలి బూడిద అవుతున్న పరిస్థితి ఉందని లక్షలాది రూపాయల ఆస్తులు కోల్పోతున్నారని పారిశ్రామిక ప్రాంతమైనటువంటి కేసముద్రం మండలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం విడనాడాలని ఈ ప్రభుత్వం ఇప్పటికైనా అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు దీని సాధన కొరకు ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాటోత్ బిచా నాయక్, మహిళా సంఘం నాయకురాలు బానోత్ సుగుణ, బోడ శంకర్, బోడియా, బానోత్ అచ్చమ్మ, యాటగాని రేణుక తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి, లక్ష్యసాధనతో ముందుకు సాగాలని, వాహనాల డ్రైవింగ్ సమయంలో ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని కేసముద్రం ఎస్సై తిరుపతి అన్నారు. మండలంలోని అన్నారం గ్రామంలో సోమవారం రాత్రి పోలీస్ జాగృతి బృందం కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మూఢనమ్మకాలపై అవగాహన, బాల్య వివాహాల వల్ల నష్టం, గుట్కా, మత్తు పదార్థాల ద్వారా అనర్థాలు పై ప్రజలకు అవగాహన కళారూపాల ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామ సర్పంచ్ స్రవంతి ప్రకాష్, జాగృతి కళాబృందం, పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

29న గౌడ విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు
గోపాల్ జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పదవ తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) ఆధ్వర్యంలో ప్రతిభ అవార్డులు అందించనున్నామని గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి ముక్తేశ్వర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో లయన్ క్లబ్ భవనంలో గోపా ఆధ్వర్యంలో ప్రతిభగల విద్యార్థులను సన్మానించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదివి అత్యధిక మార్కులు పొందిన గౌడ విద్యార్థులు తమ మెమోలతో జిల్లా గోపా కమిటీకి సమాచారమిచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఇటీవల విడుదలైన ఇంటర్, పది ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన గౌడ విద్యార్థులు ప్రతిభా పుర స్కారాలకు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.ప్రతిభగల గౌడ విద్యార్థులను ప్రోత్సహించాలనే సంకల్పంతో ఏటా ఈ పురస్కారాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కల్లు గీత పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి గౌడ్, గోపా రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారుపూర్తి వివరాలకు 9989009299, 9440514666, 9989230056 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

బ్యాంక్ మేనేజర్‌కు వినతి



నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తున్న వానాకాలం రైతుబంధు డబ్బులను రైతుల క్రాఫ్ లోన్స్ కింద కట్ చేయకుండా రైతుల ఖాతాలోనే జమ చేయాలని మండల బిజెపి ఆధ్వర్యంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బచ్చన్నపేట మేనేజర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి మాట్లాడుతూ రైతులకు అందించే డబ్బులను నేరుగా వారి ఖాతాలోనే జమ చేస్తూ ఏ రోజుకి ఆ రోజు డబ్బులను అందించే విధంగా చూడాలని ఆయన కోరారు. అలాగే ప్రభుత్వం చేస్తానన్న రుణమాఫీ డబ్బులను త్వరలోనే రైతులకు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జూకంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండల కేంద్రంలోని జాతీయ వ్యవసాయ మార్కెట్లో 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉపేందర్ భార్య అకాల మరణం చెందగా ఆ కుటుంబానికి చాంబర్ ఆఫ్ కామర్స్ రెండు క్వింటాల బియ్యం అందజేశారు.కేసముద్రం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, వ్యాపారస్తులు శ్రీ రామ్ కిరణ్, ఓలం ప్రభు కిరణ్‌లు తదితరులు అందజేశారు.

హామీల అమలలో వైఫల్యంపై సమాధానం చెప్పాలి



నవతెలంగాణ-దామెర

ప్రజలకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలుపరచలేదు, అభివద్ధి ప్రధాత అని చెప్పుకునే తిరిగే చల్లా ధర్మారెడ్డి సమాధానం చెప్పాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గన్నోజు శ్రీని వాసాచారిఅన్నారు.మంగళవారం దామెర మండలంలోని వెంకటాపూర, సింగరాజు పల్లి గ్రామాల్లో గడప గడపకు గన్నోజు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో పరకాల మండల పార్టీ అధ్యక్షుడు ప్రకాష్, ప్రధాన కార్యదర్శి రవీందర్, రేవూరి వెంకట్ రెడ్డి, శివ, ఆంజనేయులు, నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల బూత్ ఇంచార్జీల సమావేశం

నవతెలంగాణ-ఐనవోలు

మండలంలోని వెంకటాపురం గ్రామంలో మండల అధ్యక్షులు సమ్మెట మహేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల్ స్థాయి అన్ని గ్రామాల బూత్ ఇన్‌ఛార్జిల మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధి గా పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నమిండ్ల శ్రీనివాస్ ఈ సందర్భంగా పదిహేను గ్రామాలలోని 33 బూత్‌లకు గాను ఇన్‌ఛార్జ్‌లను నియమించడంతో పాటు మండల స్థాయి బూత్ ఇన్‌ఛార్జ్ లను నియమించడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేటే చిరంజీవి, పీసీసీ మాజీ కార్యదర్శి మార్నేని వెంకటేశ్వర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు రూపి రెడ్డీ సాయి రెడ్డీ, మండల ప్రధాన కార్యదర్శి కూస చిరంజీవిరెడ్డి , మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ఇల్లందులఎలీషా, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ. రహీమ్ పాషా, యూత్ నాయకులు, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు బరిగెల స్వామి, మండల సెల్ ప్రధానకార్యదర్శి ఆరూరి అశోక్ బొమ్మినేని రాకేష్ రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు బరిగేలా భాస్కర్, సంపత్ మనుపటి రాజు, ఎండీ మీర్ మహమ్మద్, తమ్మడపెల్లి సుమన్, మాడూరి మల్లేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ బాక్సింగ్ క్రీడాకారిణికి చేయూత

నవతెలంగాణ-మట్టెవాడ

పంజాబ్ రాష్ట్రంలో జరిగే కిక్ బాక్సింగ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన రంగశాయిపేటకు చెందిన సంతోషికి మాజీ షాప్ డైరెక్టర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి ఆర్థిక సహాయాన్ని అందించారు. మంగళవారం వరంగల్ చౌరస్తాలో రూ.10వేల చెక్కును పేద కుటుంబానికి చెందిన మార్క సంతోషినికి అందించిన ఆయన మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డు కాదని మార్క్ సంతోషి నిరూపించిందని. నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఎంపిక కావడం వరంగల్‌కు గర్వకారణంగా పేర్కొన్నారు.

ఐఐహెచ్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ పావుశెట్టి శ్రీధర్

నవతెలంగాణ-హన్మకొండ



ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెూమియోపతి (ఐఐహెచ్‌పీ) ఫిజీషియన్స్ ఉపాధ్యక్షుడిగా హనుమకొండకు చెందిన డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, ఈసీ మెంబర్‌గా డాక్టర్ పవన్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ మేరకు ఐఐహెచ్‌పీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తన్వీర్ హుస్సేన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్‌పి.శివరామమూర్తి సెక్రెటరీ మహేష్ పగడాల ఆధ్వర్యంలో హైదరాబాద్ రామంతపుర్ లో జరిగిన సెమినార్‌లో రాష్ట్ర అధ్యక్షుడుగా డాక్టర్ ఎంఎస్.రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ గోరంట్ల చంద్రశేఖర్, ట్రెజరర్‌గా డాక్టర్ పద్మజారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు హన్మకొండకు చెందిన ఐఐహెచ్‌పీ, ఓరుగల్లుహెూమియోపతి మెడికల్ అసోసియేషన్ (ఒహెచ్‌ఎంఎ) హన్మకొండ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్‌రావు, అధ్యక్షులు డాక్టర్ లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులు డాక్టర్ కమ ల్ కిశోర్, డాక్టర్ కే.రేవతి, జనరల్ సెక్రటరీ డాక్టర్ రాంబాబు, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ వీ వీ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ బాసాని శ్రీకాంత్, ఇసి మెంబర్ డాక్టర్ మాధవరావు , డాక్టర్ బి.మంజుల, డాక్టర్ గీతా లక్ష్మి, డాక్టర్ కీర్తి, డాక్టర్ సాయికృష్ణ, హోమియో డాక్టర్లు మమత, జితేందర్ శ్రీనివాసచారి, తదితరులు హనుమకొండకు తొలిసారిగా ఉపాధ్యక్ష పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ప్రధాని మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-పరకాల

భారత దేశ అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీ తోనే సాధ్యమవుతుందని నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పెసరు విద్యాచందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి అధ్యక్షతన ఏర్పాటు చేయగా బిజెపి నాయకులు ప్రధాని మోడీ మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్ కుమార్, గురుప్రసాద్, ఎర్రం రామన్న, మేఘనాథ్, కౌన్సిలర్లు ఆర్‌పీ జయంతిలాల్, పూర్ణాచారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

చెన్నారావుపేట : మండలంలోని ఖాదర్‌పేట ఎంపీపీఎస్‌లో విద్యార్థులకు ఉపాధ్యాయులు ఉచితంగా నోట్‌పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్లు, పలకలుఅందజేశారు. ఈకార్యక్రమంలో హెడ్మాస్టర్ పి.కట్టస్వామి, వి.వెంకటేశ్వర్లు, ఎస్.శ్యాంసుందర్, ఆర్.ఉమా శంకర్, ఇ.రమేష్‌లు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్‌ను అప్పగించిన పోలీసులు

ఎల్కతుర్తి : పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను మంగళవారం ట్రేయిని ఐపీఎస్ అధికారి అంకిత్ శార్వాకర్, ఎస్సై జక్కుల పరమేష్‌లు మంగళవారం సూరారం గ్రామానికి చెందిన మేకల సుస్మితకు. అప్పగించారు. ఓపీపీఓఎ31 గల సెల్ ఫోన్ నీ హన్మకొండ నుండి ఎల్కతుర్తి వస్తున్న క్రమంలో సెల్ పోగొట్టుకోవడంతో వెంటనే ఎల్కతుర్తి పోలీస్‌లను సంప్రదించగా, వారు వెంటనే స్పందించి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆమె ఫోన్‌ని వెతికి ఆమెకు అందజేశారు.

ఆర్‌బీఐ క్విజ్‌లో జెడ్పీహెచ్‌ఎస్ వేలేరు విద్యార్థులకు ద్వితీయ స్థానం

వేలేరు : ఆర్‌బీఐ ఆధ్వర్యంలో ధర్మసాగర్, వేలేరు, కాజీపేట మూడు మండలాల స్థాయిలో జరిగిన ఫైనాన్షియల్ లిటరసీ క్విజ్ లో జెడ్పీహెచ్‌ఎస్ వేలేరు పాఠశాల పదవ తరగతి విద్యార్థులు సాహితి, సాహిత్యలు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్ వి.శ్రీనివాస్, గెలుపొందిన విద్యార్థులకుఉపాధ్యాయులు, సీఆర్‌పీ మొగిలిచెర్ల శ్రీనివాస్‌లు శుభాకాంక్షలు తెలిపారు.

హసన్‌పర్తిలో కిరాయి రౌడీల దౌర్జన్యం



నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్ నగర పోలీసు కమిషనరేట్‌కు కూతవేటు దూరంలో ఉన్న హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలో కిరాయి రౌడీల దౌర్జన్యం రోజురోజుకు పెరుగుతోందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలోని భూముల ధరలకు రెక్కలు రావడంతో కబ్జాదారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని బాధితులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది కిరాయి రౌడీలు ఒక ముఠాగా ఏర్పడి రియల్ వ్యాపారులు, భూకబ్జాదారుల కనుసన్నుల్లో ఈ వ్యవహారమంతా చక్కబెడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల హసన్‌పర్తి మండలకేంద్రంలోని ఓ భూబాదితుడికి సంబంధించిన భూమిలో ప్రహరిగోడ నిర్మాణం చేపడుతుండగా కొంత మంది గుర్తు తెలియని కిరాయి రౌడీలు నూతనంగా నిర్మిస్తున్న గోడను కూల్చి వేసినట్లు బాదితుడు హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో కూడా భూబాదితుడిపై ప్రత్యక్షంగా వేధింపులకు కూడా పాల్పడినట్లు కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు.

ఈ విషయంపై భూబాదితుడు వరంగల్ నగర పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా విచారణ చేసి బాదితుడికి న్యాయం చేయాలని సంబంధిత పోలీసులను ఆదేశించినట్లు తెలిసింది. బాదితుడు పూర్తి ఆధారాలతో కూడిన నివేదికను నగర పోలీసు కమిషనర్‌కు అందజేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ భూవివాదంలో గోడ కూల్చివేతకు పాల్పడినవారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గత రెండు రోజుల క్రితం హసన్‌పర్తి పోలీసుస్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేయగా అనుమానితులపై విచారణ కొనసాగుతున్నట్లు తెలిసింది.

వచ్చేది మన ప్రభుత్వమే : దొంతి



నవతెలంగాణ-నెక్కొండ

దేశంలో, రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారం చేపట్టడం ఖాయమని కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.మాధవరెడ్డి పాదయాత్రలో మండలంలో చంద్రుగొండ,గొల్లపల్లి, బంజరుపల్లి,గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికి పాదయాత్రలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యుడు దొంతి మాధవ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బక్కీ కవిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కీ అశోక్, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట మండల పార్టీ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల నాయకులు ఈదునూరి సాయికష్ణ, సింగం ప్రశాంత్, నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం, సురేష్, అడ్వకేట్ బండి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేలంపాటతో రూ.78,650లు ఆదాయం

నవతెలంగాణ-పరకాల

ఇటీవలకాలంలో పరకాల ఎక్సైజ్‌శాఖ పరిధిలో అక్రమంగా మద్యం, గుడుంబా తరలిస్తున్న 9 ద్విచక్ర వాహనాలకు మంగళవా రం వరంగల్ రూరల్ డిప్యూటీ ఎక్సైజ్ అధికారి లక్ష్మణ్‌నాయక్ ఆధ్వ ర్యంలో స్థానిక ఎక్సైజ్ సీఐ జగన్నాథ రావు వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుబడ్డ తొమ్మిది ద్విచక్ర వాహనాలకు రూ.68వేలు, జీఎస్టీ రూ.10,600లు మొత్తంగా రూ.78,650లు ఆదాయం రాగా అట్టి ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేసినట్లు ఎక్సైజ్ అధికారి జగన్నాధరావు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సై పద్మ ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల హక్కులను కాపాడుదాం : డీసీపీ పుష్పారెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ

అన్ని ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంధ సంస్థలు సమన్వయంతో పని చేసి వెట్టిచాకిరీ నుండి చిన్నారులను రక్షించి వారి బాల్యాన్ని కాపాడు కుందామని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలనవిభాగం డిసిపి పుష్పారెడ్డి అధికారులకు పిలుపునిచ్చారు. జులై1 నుండి ప్రారంభమైన ఆపరేషన్ ముస్కాన్ తొమ్మిదవ విడతలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాల మేరకు హన్మకొండ, వరంగల్, జనగాం జిల్లాలకు చెందిన సిఐడి పోలీస్, చైల్డ్ వెల్ఫేర్, చైల్డ్ ప్రొటక్షన్, రెవన్యూ, విద్యా, వైద్యా, లేబర్, పరిశ్రమలు మరియు ఎన్.జి.ఓ విభాగాలకు అధికారులతో పాటు ఇంచార్జ్ పోలీస్ అధికారులతో పరిపాలన డిసిపి మంగళవారం పోలీస్ కమినషనరేట్ ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ తప్పిపోయిన, వదిలేయబడిన, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, బాల కార్మికులుగా పనిచేస్తున్న 14 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలతో పాటు 15 నుండి 18 ఏళ్ల వయస్సు వారితో ప్రమాదకరమైన పనులు చేస్తున్నవారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం లేదా పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. ఎక్కడైన బాలకార్మికులను గుర్తిస్తే వరంగల్ పోలీస్ కమిషనరేట్ వాట్సప్ నంబర్ 100 కు సమాచారాన్ని అందించే విధంగా ప్రజల్లో అవగాహన పెంచాలని, ఇకపై రానున్న రోజుల్లో బాలకార్మికుల నిర్మూలకై ప్రతి నెల ఒక కార్యక్రమాన్ని నిర్వహించబడేందుకుగాను ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బాల కార్మికుల నిర్మూల కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం తొమ్మిది బందాలను ఏర్పాటు చేయడం జరిగిందని డిసిపి అధికారులకు సూచించారు.

ముఖ్యంగా ప్రతినెల ఒకోక్క రంగాన్ని ఎంచుకోని ఆయా రంగాల్లో పనిచేసే బాలకార్మికులను గుర్తించి వారిని వెట్టిచాకిరి నుండి విముక్తి కలిగించాలని, ముఖ్యంగా చిన్నారులతో వెట్టిచాకిరి చేయించుకోవడం చట్యరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని.

ఈ సమావేశంలో సిఐడి డిఎస్సీ మల్లయ్య, ఏహెచ్‌ఐయూ ఇన్ స్పెక్టర్ సుజాత, మూడు జిల్లాల చైల్డ్ వెల్ఫేర్ ప్రతినిధులు అనిల్ చందర్, వసుధ, సుధాకర్, లేబర్ శాఖ విభాగం డిప్యూటీ కమిషనర్ సామ్యూల్లో పాటు చైల్డ్ లైన్, డబ్యూసిడి, విధ్యా ఆరోగ్య, పోలీస్ చెందిన అధికారులు సిబ్బంది మరియు యాంటీ. హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగానికి చెందిన అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

హెల్లీతో రోగాలు మాయం : హెల్లీ ఫ్రీక్వెన్సీ థెరపిస్ట్ డాక్టర్ రవినారాయణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హెల్లీ ఫ్రీక్వెన్సీ థెరపీ టెక్నాలజీ తో స్టిములై చేసి రుగ్మతల నుండి విముక్తి పొందవచ్చని హెల్లీ ఫ్రీక్వెన్సీ థెరపిస్ట్ డాక్టర్ రవి నారాయణ తెలిపారు. సోమవారం హనుమకొండలోని ప్రైవేట్ హోటల్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మానవ మనుగడ కొనసాగించాలంటే ఆరోగ్యంపై దష్టి సారిస్తున్న తరుణంలో ఎన్నో ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వివిధ రకాలైనటువంటి అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందని తెలిపారు. ఉదయం నుండి రాత్రి వరకు శారీరకంగా, మానసికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అలాంటి తరుణంలో సరైన వైద్యం అందుబాటులో లేకపోవడం, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడం అయినా వైద్య విధానంలో మార్పులు వస్తున్న తరుణంలో ఆ స్థాయిలో వైద్యం చేయించుకునే స్థోమతలేని ఎంతోమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అద్భుతమైన టెక్నాలజీతో రూపొందించబడిన ఈ పరికరంతో ప్రస్తుతం అనుభవిస్తున్న ఇబ్బందుల నుండి రాబోయే అనారోగ్య సమస్యలను కూడా గుర్తించే ఈ పరికరాన్ని ప్రతి ఒక్కరూ సులభతరంగా వాడుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

వైస్ ప్రెసిడెంట్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఇంట్లో నే ఈపరికరంతో సులభతరంగా ఫ్రీక్వెన్సీ థెరపీని మనకు అవసరమైనప్పుడల్లావాడుకోవచ్చని తెలిపారు. శారీరకంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెల్నెస్ ద్వారా టెక్నాలజీతో పూర్వపు స్థితిని పొందవచ్చని తెలిపారు. ప్రచారంలో భాగంగానే వరంగల్ నగరంలో కూడా ఈ పరికరానికి సంబంధించి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పరికరాన్ని ఉపయోగించి భవిష్యత్తులో ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా నివారించవచ్చని సూచించారు.

యువతరానికి స్ఫూర్తి దాయకం పెంటయ్య జీవితం

ఆకుల పెంటయ్య విగ్రహ స్తూప ఆవిష్కరణ సభలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కార్మిక ఉద్యమ నేత కామ్రేడ్ ఆకుల పెంటయ్య 11వ వర్ధంతిని పురస్కరించుకొని జనగామ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద ఆకుల పెంటయ్య గారి విగ్రహాన్ని, స్థూపాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కామాక్షి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షత వహించగా అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జనగామ జిల్లా విప్లవలకు పుట్టినిల్లుగా ఏ గ్రామానికి వెళ్లిన అనేక త్యాగాలు చేసి అమరులైన అమరవీరుల స్థూపాలే స్వాగతం పలుకుతాయన్నారు. జనగామ ప్రాంతంలో జరిగిన రైతాంగ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించిన ఆకుల పెంటయ్య సిపిఎం పార్టీ నుండి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ప్రజలకు అనేక సేవలు అందించారని షాప్స్ అండ్ గ్రీన్ మార్కెట్ హమాలి యూనియన స్థాపించి కార్మిక హక్కుల సాధన కోసం తన జీవితాంతం పనిచేశారు. సమరయోధులు సాధించిన స్వతంత్ర ఫలాలు నేడు భావితరాలకు అందకుండా ఈ పాలకవర్గాలు దోపిడి వర్గాలకు ఉపయోగపడే విధంగా విధానాలను కొనసాగిస్తూ ముఖ్యంగా విద్యా వైద్యం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమ మయ్యారన్నారు. పెంటయ్య స్ఫూర్తి జనగామ ప్రజానీకం హక్కుల కోసం ఉద్యమించాలన్నారు. అనంతరం సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై భారాలను మోపుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తూ కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న ప్రభుత్వాల హక్కులను కాలరాస్తూ రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులు సక్రమంగా ఇవ్వకుండా ప్రశ్నించే వారిని అణచివేస్తూ పాలన కొనసాగిస్తుంది. ప్రజా సమస్యల పరిష్కరించకుండా మత విద్వేషాలు రెచ్చగొట్టి ఆదివాసులు గిరిజనులదళితులపై దాడులు చేస్తూ ప్రజాస్వామ్యకులను కేంద్ర ప్రభుత్వం అంచివేస్తుంది. కార్పొరేట్ సంస్థల నుంచి డబ్బులు తీసుకొని ఎన్నికల్లో కోట్ల డబ్బులు ఖర్చు చేసి ఎన్నికల్లో బిజెపి అవినీతి పద్ధతిలో గెలిచే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇలాంటి ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ఇంటికి పంపించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారిపై వాసవికంగా దాడులు చేస్తూ కేసులు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు.గుడిసెలు వేసుకున్న వారందరికీ పట్టాలిచ్చి ఐదు లక్షల రూపాయలు గహలక్ష్మి పథకం కింద ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల పెంటయ్య కుటుంబ సభ్యులు ఆకుల శ్రీనివాసరావు ఆకుల వేణుగోపాలరావు దేవులపల్లి మల్లికాంబతోపాటు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ యాదగిరి, ఆర్‌రాజు ఈ అహల్య ఎస్ రమేష్ ఆర్ సోమయ్య, జి బాబు రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.విజేందర్, బి.చందు నాయక్, బి నరేందర్, పి.నాగరాజు, సిహెచ్ సోమన్న, రమేష్, కే.యాకయ్య,ఎండి షబానా, మండలకార్యదర్శిజి.మహేందర్, ఎస్.రమేష్, పి.నర్సింహులు, సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి, బండయ్య సిఐటి జిల్లా అధ్యక్షులు పట్ల శ్రీనివాస్, కే.లింగం, జిఎల్‌ఎన్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాపరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి, లోకమంతా రెడ్డి ఆలేటి సిద్ధిరాములు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల పంపిణీ



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని వీఎంసీసీ కొత్తపేట ఆధ్వర్యంలో గార్ల, బయ్యారం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. యువకుల కోరిక మేరకు సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్‌నాయక్ సహకారంతో మొదటి బహుమతి-15,116 రూపాయలు, రెండో బహుమతి-10,116 రూపాయలు అందించడం జరిగింది. మొత్తం 25 వేల రూపాయలు సేవాలాల్ సేన మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవినాయక్ చేతుల మీదగా విజేతలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, నారాయణ రెడ్డి, రమేష్ నాయక్, కిమ నాయక్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్



నవ తెలంగాణ-బయ్యారం

ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇర్సులాపూరం ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ఆశ్రమ పాఠశాలలు సమస్యల వలయంలో చిక్కుకొని ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, పాఠశాల గదులు సరిపడాలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్నారన్నారు. చాలీచాలని నిధులతో మధ్యాహ్నం భోజనం పెడుతున్నారని, నిధులు పెంచి నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. హాస్టల్ గదులను రోజు వారిగా శుభ్రపరచాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రమోదర, బేతమల్ల, చరణ్ తేజ్, ప్రవీణ్, మనోహర్, సాగర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువలను ప్రతీ ఒక్కరం కాపాడుకోవాలి : ప్రొఫెసర్ వెంకటనారాయణ

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రజాస్వామ్య విలువను ఇప్పుడు ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు ప్రొఫెసర్ వెంకటనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో మంగళవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఆశయాలు నిధులు నియామకాలు కోసం ఎందరో ప్రాణాలను అర్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుందాం అని అన్నారు. ఈ రాష్ట్ర సాధన కోసం ఎంతోమంది మేధావులు యువకులు కొంతమంది ప్రాణ త్యాగం చేసి మా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పొందాలంటే మనకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాడాలని రాష్ట్రం ఏర్పడితే ఆశయాలు ఆకాంక్షలు నిధులు నియామకాల వస్తాయని ఉద్దేశంతో ప్రజలందరిని ఏకం చేసి ఆరోజు ఉద్యమాలు చేసేందుకు ఉద్యమకారులు జయశంకర్ సార్ బియ్యాలా జనార్ధన్ లాంటి ఎంతోమంది మేధావులు కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని ఎక్కడికక్కడికి ప్రజలను చైతన్యపరిచి సాధించుకున్నామన్నారు. ఇలాంటి తెలంగాణలో ముఖ్యమంత్రి పీఠంపై కేసీఆర్ కూర్చుని నాలుగున్నర సంవత్సరాలు గడిచి మరోసారి ఎన్నికలకు వచ్చి ప్రజలను మోసం చేస్తున్నాడు తప్ప ఏ ప్రాంతానికి కూడా అభివృద్ధి పథంలో తీసుకోవడానికి కృషి చేయలేదన్నారు. ఉద్యమకారులను చూడకుండా తన ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడు అని అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు ఎందుకు అని ఆంధ్ర నాయకులు ఆరోజుల్లో చేస్తుంటే వారికి ఎదురు తిరిగి సాధించుకున్నామని అన్నారు కానీ రాష్ట్రం ఏర్పడ్డాక వారికి ఆంధ్ర వారికి కాంట్రాక్టులు ఇచ్చి తననేమో సొమ్ము చేసుకుంటూ ప్రజల అభివృద్ధికి మరిచిపోయాడని, ప్రజల అభివృద్ధి కోసం ఆరోజు మేనిఫెస్టో ప్రవేశపెట్టిన వాటిని ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమ అవసరం రాష్ట్ర అభివృద్ధికి చెందాలంటే విద్య వైద్యం పేద ప్రజలకు అందాలని అది ఈ రోజు ప్రజల కట్టడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కుమార్, గుండ్ల మౌనేందర్, కిషన్ నాయక్, హెచ్.మల్లేష్, సలుగు పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

గోవులను ప్రతీ ఒక్కరం రక్షించాలి : మహేష్ అగర్వాల్



నవతెలంగాణ-నెల్లికుదురు

గోవులను ప్రతి ఒక్కరు రక్షించుకోవాలని తెలంగాణ రాష్ట్ర గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. మండలంలోని సౌల తండా గ్రామపంచాయతీ పరిధిలో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులను ఎవరు కూడా హింసించకూడదని వాటిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. లేక దూడలు ఆవులు వాడి పెడతో మూత్రంతో సేంద్రియ వ్యవసాయ పద్ధతులు కూడా చేసుకోవచ్చు అని అన్నారు వాటితో రైతులకు ఎంతో లాభం చేకూరుతుందని తెలిపారు. వాటిని కాపాడుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా చట్టవిరుద్ధంగా గోవధ జరగకుండా సంబంధిత శాఖ అధికారులు చూసుకోవాలని అన్నారు. ఎవరైనా చట్టానికి విరుద్ధంగా నడిచినట్లైతే వారిపై చట్టమైన చర్యలు తీసుకోని గోవులను కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. తెలంగాణ గోశాల ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో గౌవులను కాపాడాలని మీకు విన్నవించుకుంటున్నామన్నారు. బక్రీద్ పండుగకు కనీసం 10 రోజుల ముందుగానే ఈ ఆదేశాలు జారీ చేయాలి అన్నారు.

బక్రీద్ ముందు, తర్వాత అంతరించిపోతున్న ఆవులు, దూడలకు షెడ్లను నిర్మించడం ద్వారా పునరావాసం అందించడం, మీ నేతృత్వంలోని జిల్లా ఎస్‌పీసీఏలో పేర్కొన్న విధంగా వైద్య సహాయం అందించడం జరుగుతుంది. అక్రమ వధకు పాల్పడుతున్న కసాయి కార్యకలాపాలను గమనించి వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక పోలీసు బృందాలు, టాస్కోర్స్‌ను అధికారులను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలోశ్రీ శ్రీ సంత్ సేవాలల్ మహారాజ్ వెల్ఫేర్ సొసైటీ సెక్రెటరీ రవీందర్ నాయక్ వార్డు నెంబర్ మైబు నాయక్‌లు పాల్గొన్నారు.

కల్తీ విత్తనాలతో మోసపోకూడదు : రీజినల్ మేనేజర్ రఘు

నవతెలంగాణ-పాలకుర్తి

కల్తీ విత్తనాలను సాగు చేసి రైతులు మోసపోకూడదని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ రీజినల్ మేనేజర్ బి. రఘు, మండల వ్యవసాయ శాఖ అధికారిని పెద్దిరెడ్డి వరలక్ష్మిలు రైతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో వరంగల్ విత్తనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విత్తనరథం ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన సంస్థల నుండి రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. రైతాంగానికి మేలైన విత్తనాలను అందించటమే ధ్యేయంగా తెలంగాణ సీడ్స్ పనిచేస్తుందని, విత్తన రథం ద్వారా తెలంగాణ సీడ్స్ శుద్ధి చేసిన వరి విత్తనాలను మీ దగ్గరలోని పిఏసిఎస్, ఎంజిసిఎస్, ఆగ్రోస్ ద్వారా రైతులకు అందించటం జరుగుతుందన్నారు. రైతులు టీఎస్ సీడ్స్ ద్వారా వచ్చే విత్తనాలను సాగుచేసుకొని అధికదిగుబడులు పొందలన్నారు.రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా సర్టిఫైడ్ విత్తనాలను వాడాలన్నారు.ఈ కార్యక్రమంలో సీడ్స్ అధికారి పి.నవ్యక్, ఏఈఓ రాధిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా పాఠశాలలు నిర్వహిస్తే కఠిన చర్యలు

మండల నోడల్ అధికారి అజమోహినుద్దిన్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అనుమతుల్లేకుండా పాఠశాలలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని మండల నోడల్ అధికారి అజమోహినుద్దిన్ హెచ్చరించారు. మంగళవారం మండలకేంద్రంలో అక్షర ప్లానెట్ స్కూల్‌ను జిల్లా విద్యా శాఖ అధికారి ఆదేశానుసారం తనిఖీ చేశారు. ఏలాంటి అనుమతులు లేకుండా పాఠశాల పరిధిలో పుస్తకాలు అమ్మడానికి భద్రపరిచిన గదిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ నోడల్ అధికారి అజమోహినుద్దిన్ గమాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రధాన జాతీయ రహదారిపై అక్షర ప్లానెట్ స్కూల్‌కు జిల్లా విద్యాశాఖ నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవని,కావున సంభందిత పాఠశాల యాజమాన్యం ఎట్టి పరిస్థితుల్లో పాఠశాలను నడపకుడదని, అడ్మిషన్‌లు తీసుకోరాదని తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సి సిబ్బంది గిరి, రమేష్ పాల్గొన్నారు.

కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ

నవతెలంగాణ-పెద్దవంగర

ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. చిట్యాల రైతు వేదికలో మూడో విడత ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్రప్రభుత్వం చేయూతను అందిస్తుందని పేర్కొన్నారు. మంత్రి దయాకర్‌రావు సహకారంతో పాలకుర్తి నియోజకవర్గంలోని మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని అందించడంతో పాటుగా,ప్రభుత్వం మహిళలకు ఉపాధి అవకాశం కల్పిస్తుందని తెలిపారు. మహిళలు కుట్టు నైపుణ్యం మెరుగుపర్చుకుని ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈదురు లచ్చమ్మ, ఏపీఎం నరేంద్ర కుమార్, ఏఈఓ మానస, సీసీలు జీ.సుధాకర్, ఎం.సుధాకర్, ట్రైనర్ శ్రీలత, సీఎంలు, మహిళలు పాల్గొన్నారు.



బాలుర గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం : ప్రిన్సిపాల్ హరిప్రసాద్

నవతెలంగాణ-పాలకుర్తి

మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో ఇటీవలే పాలకుర్తిలో ప్రారంభించిన డిగ్రీ కళాశాలలో(బాలురు) ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏరుకొండ హరిప్రసాద్ తెలిపారు. మంగళవారం గురుకులకళాశాలలో ఆయన మాట్లాడుతూ బాలుర గురుకుల డిగ్రీ కళాశాలలో బిఎస్సి మ్యాథమెటిక్స్,ఫిజిక్స్,కంప్యూటర్‌సైన్స్, బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్స్, బిజినెస్ అనలటిక్స్, బిఏలో ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, హిస్టరీ కోర్సులలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ ఏడాది ఇంటర్ తత్సమాన కోర్సు ఉత్తీర్ణులైన బిసి, ఎస్సీ, ఎస్టీ, ఈ బీసీ, ఎంబిసి కేటగిరీలకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. విద్యార్థులు మొదటి అటెంప్ట్‌లోనే కనీసం 50% మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలనీ, ఇంగ్లీష్ సబ్జెక్టులో కనీసం 40% మార్కులు రావాలని ఆయన తెలిపారు. వివరాలకు మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మొండ్రాయి సంధ్యారాణి 9177558295, ప్రిన్సిపల్ పాలకుర్తి డిగ్రీ కళాశాల (బాలుర) డాక్టర్.హరి ప్రసాద్ 9989418015 ప్రాంతీయ సమన్వయ అధికారి, నంది హిల్స్ హంటర్ రోడ్ హన్మకొండ లను సంప్రదించాలని సూచించారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నెల్లికుదురు

మృతి చెందిన దర్శనం సోమయ్య కుటుంబాన్ని సందర్శించి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందించి పరమర్శించినట్లు యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు చెన్నబోయిన శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన దర్శనం సోమయ్య గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమంలో పాల్గొని కులాభివృద్ధి కూడా ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఆయన మృతి గ్రామానికి తీరనిలోటని ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు యూత్ కాంగ్రెస్ తనవంతు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, బషీర్, శ్రీకాంత్, మజీద్, సాగర్, హరిబాబు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పూర్ణాహుతి కార్యక్రమానికి హాజరు కావాలి

వాస్తు జ్యోతిష్య వైభవ సామ్రాట్ ఆకుల ప్రవీణ్



నవతెలంగాణ - ములుగు

ప్రేమ్ నగర్ గ్రామంలోని శ్రీ సాయిబాబా మందిరంలో బుధవారం జరిగే పూర్ణాహుతి కార్యక్రమానికి సందర్శకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆలయ వ్యవస్థాపకులు, వాస్తు జ్యోతిష్య వైభవ సామ్రాట్ ఆకుల ప్రవీణ్ కుమార్ మంగళవారం తెలిపారు. ములుగు మండలంలోని ప్రెంనగర్ గ్రామంలో గల్రశ్రీ షిరిడిసాయిబాబా మందిరంలో ఈ నెల 19 నుండి 27 వరకు వారాహి అమ్మవారి నవరాత్రులు అత్యంత వైభవంగా జరిగాయని, ఈ నవరాత్రులను పురస్కరించుకుని నేడు (బుధవారం) ఉదయం పూర్ణాహుతి కార్యక్రమం 10గంటలకు నిర్వహిస్తామన్నారు. అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

అన్ని వసతులతో ఏర్పాట్లు పూర్తి

తాడిచెర్ల జూనియర్ కళాశాల ప్రిన్స్ పాల్ దేవరాజ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

జులై 1న జరిగే గ్రూప్-4 పరీక్షల ఏర్పాటు అన్ని సౌకర్యాలు,వసతులు పూర్తి చేసినట్లుగా మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్ పాల్ దేవరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గ్రూప్-పరీక్ష కేంద్రముగా జూనియర్ కళాశాల మొదటిసారిగా నియమించడంపై అభినందనంద నీయమన్నారు. కళాశాలలో 192 మంది అభ్యర్థులు,జిల్లా పరిషత్ పాఠశాలలో 280 మంది అభ్యర్థులు పరిక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరిక్ష సమయం ఉదయం 10 గం నుంచి మధ్యాహ్నం 12-30 తిరిగి 2-30 సాయంత్రం 5-00 గంటల వరకు ఉంటుందన్నారు.



పిల్లలకు ఆసరాగా.. సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

నవతెలంగాణ - ములుగు

తల్లిదండ్రులను కోల్పోయి నిరాశ్రయులైన పిల్లలకు ములుగు,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆసరాగా నిలిచి మానవత్వాన్ని చాటు కున్నారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన శానవేని కర్ణాకర్ - కవిత దంపతులకు ఇద్దరు పిల్లలు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ పిల్లలను పోషించేవారు. గతంలో తండ్రి,ఇప్పుడు తల్లిని కోల్పోయి పిల్లలు నిరాశ్రయుల్యారు. తండ్రిని కోల్పోయి అతని ప్రేమకు దూరమైన పిల్లలను తల్లి రజిత కూలీ పని చేసుకుంటూ పోషించేది. తల్లి కూడా ఇటీవలే మరణించడంతో పిల్లలు ఒంటరిగా మిగిలారు. స్థానికుల సమాచారం మేరకు మంగళవారం వెళ్ళి బాధిత కుటుంబాన్ని తస్లీమా పరామర్శించారు. చిన్న తనంలోనే తల్లిదండ్రులను కోల్పోవడం పిల్లలకు తీరని లోటని,ఆమె మరణం బాధాకరమని,మతి పట్ల సంతాపం తెలిపారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యంతో పాటు 2వేల రూపాయలు సాయం అందించి సహదయం చాటుకు న్నారు. ఇద్దరి పిల్లలకు అండగా ఉంటానని, వారి చదువులకు సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ , ఫౌండేషన్ అండగా నిలుస్తుందని అన్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు



మాదకద్రవ్యాల నిర్మూలనకు పకడ్బందీ కార్యచరణ రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రగ్స్, గంజాయి, గుడుంబా వంటి మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలన అంశంపై మంగళవారం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎవరిని ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల వాడకం గ్రామ స్థాయిలో సైతం ఉండడం విచారకరమని, విద్యార్థులు మాదకద్రవ్యాల మత్తులో పడి భవిష్యత్తు పాడు చేసుకోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో గంజాయి సాగు చేసే వారిని గుర్తించి అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మాదక ద్రవ్యాలు వ్యసనం ఉన్న వారిని గుర్తించాలని సూచించారు. మాదక ద్రవ్యాలైన గంజాయి వాడేవారు ప్రతి గ్రామంలో ఉన్నారని, వారి ద్వారా సరఫరా చేసే వారిని గుర్తించి కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖలు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలనలో విద్యాశాఖ కీలక పాత్ర పోషించాలని సూచించారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల ద్వారా మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాల పై అవగాహన కల్పించాలని అన్నారు. మాదక ద్రవ్యాలు వాడే విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. పాఠశాలలో వ్యత్యాసంగా ప్రవర్తించే విద్యార్థులను గుర్తించి, దానికి గల కారణాలను విచారించాలని, మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు తెలిస్తే సంబంధిత తల్లిదండ్రులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రజా ప్రతినిధుల సంపూర్ణ సహకారం తీసుకోవాలని, మాదకద్రవ్యాల నిర్మాణంపై ప్రతి నెల సమీక్ష సమావేశం నిర్వహించాలని అన్నారు. సరఫరా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ఎస్పి గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమికంగా ఉన్న డ్రగ్స్, గంజాయి సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. గంజాయి హాట్ స్పాట్‌లను గుర్తించాలని, గంజాయి వాడుతున్నవారి, సరఫరా చేస్తున్న వారి సమాచారాన్ని ప్రజలు సైతం సమీప పోలీసులకు గానీ ఎక్సైజ్ అధికారులకు గానీ ఇవ్వాలన్నారు. జిల్లాలో ఎక్సైజ్ పోలీస్‌శాఖ సమన్వయంతో సర్వైలెన్స్ బందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ రాహుల్ జాదవ్, ఓఎస్డీ అశోక్ కుమార్, డిఆర్ఓ రమాదేవి, ప్రోబెషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సుదీర్ కుమార్, డీఎంహెచ్ఓ అప్పయ్య, డీఈఓ పానినీ, డీడబ్ల్యూఓ ప్రేమలత, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పావని, డీఎస్పీలు రవీందర్, సుభాష్ బాబు, సీఐ రంజిత్‌కుమార్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కేసీఆర్ బహిరంగ సభలో పాల్గొన్న స్థానిక నేతలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహారాష్ట్ర సోలాపూర్ జిల్లా, పండరిపూర్‌లో జరిగిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బహిరంగ సభలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మంథని నియోజకవర్గ ఇన్‌ఛార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



విత్తనాల గందరగోళాన్ని ఆపాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తీగల ఆగి రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల వ్యాప్తంగా కొనసాగుతున్న విత్తనాల గందరగోళాన్ని వెంటనే ఆపాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పస్రా గ్రామంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన నాయకులు, రైతుల సమావేశంలో ఆగిరెడ్డి మాట్లాడారు. రైతులు వరి నారు పోసే ముందు కొన్ని రకాల విత్తనాలు వేసుకోవాలని, మరి కొన్ని రకాల విత్తనాలు వేయొద్దని మిల్లు యాజమాన్యం రోజుకో ప్రకటన చేస్తూ గందరగోళం పెడుతోందన్నారు. ఇదే విషయమై వ్యవసాయ అధికారులతో మాట్లాడామని, స్వర్ణ క్రాస్,1318, 1001 కానీ మిగతా ఏ రకాన్ని ప్రభుత్వం నిషేదించలేదని తెలిపారన్నారు. రైతులు ఎలాంటి విత్తనాలైనా వేసుకోవచ్చని చెప్పారు. కానీ మిల్లర్లు కావాలని గందరగోళ పరిస్థితులను సృష్టించడానికి ములుగు జిల్లా అసోసియేషన్ పూనుకుందని ఆరోపించారు. ఇతర జిల్లాల వారు ఓకే అన్న కూడా స్థానిక జిల్లా వాళ్ళ మాత్రం ఎంపియు 1318 విషయంలో ఓకే చెప్పకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మనమందరం మనకు నచ్చిన ఒడ్లు పెట్టుకోవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఇప్పటికైనా మిల్లర్లు పునరాలోచించాలన్నారు. లేదంటే తప్పుడు ప్రచారం చేసే వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏమైనా సమస్యలుంటే ప్రభుత్వం చూసుకోవాలా తప్ప మిల్లర్లకు ఏంటి సంబంధం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కదారి నాగరాజు, పొదిలి చిట్టిబాబు, సోమమల్లారెడ్డి, గుండు రామస్వామి, కాప కోటేశ్వరావు పాల్గొన్నారు.



బండారుపల్లి మోడల్ స్కూల్, కళాశాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం

సర్పంచ్ రత్నం భద్రయ్య

నవతెలంగాణ- ములుగు

తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ బండారుపల్లి ప్రిన్సిపాల్ ఎన్ శోభారాణి అభ్యర్థన మేరకు వరంగల్ -2 డిపో మేనేజర్ జి సురేష్, అసిస్టెంట్ మేనేజర్ జోష్నా మోడల్ స్కూల్ వరకు ప్రతిరోజు ఆర్టీసీ బస్సు వచ్చే విధంగా ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా మంగళవారం బస్సు సర్వీసును ప్రారం భించారు. మొదటిరోజు ఆర్టీసీ బస్సు స్కూల్ ఆవరణలో రాగానే పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలకారు. ఈ కార్యక్రమంలో జీవంతరావుపల్లి గ్రామ సర్పంచ్ రత్నం భద్రయ్య జెండా ఊపుతూ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇన్చార్జి ప్రిన్సిపాల్ పోరిక రమేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలకు గత పది సంవత్స రాలుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బంది ఉండేదని అన్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రిన్సిపాల్ అడిగిన వెంటనే వరంగల్ -2 డిపో మేనేజర్ జి సురేష్, అసిస్టెంట్ మేనేజర్ జోష్నా అలాగే ములుగు విలేజ్ బస్ ఆఫీసర్ బైకని మోహన్ స్పందించి పాఠశాల వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ముందు ముందు విద్యార్థుల సంఖ్యను బట్టి బస్సు ట్రిప్పులను కూడా పెంచాలని కోరారు. ఈ బస్సు ఉదయం7:30 కు హనుమకొండ బస్టాండ్ నుండి బయలుదేరుతుందని ఉదయం 9:00 గంటలకు ములుగు బస్టాండ్ నుండి మోడల్ స్కూలుకు బయలుదేరుతుందన్నారు. విద్యార్థులు ఈ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ చంద్రగిరి కుమార్, ఉప సర్పంచ్ బానోతు చందర్,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలంగాణ వ్యూహాత్మక సమావేశం

పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

న్యూఢిల్లీ ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ జాతీయ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ, జనరల్ సెక్రెటరీ(ఓఆర్జి) కేసి వేణుగోపాల్, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మానిక్‌రావు ఠాక్రేలతో కలిసి తెలంగాణ కాంగ్రెస్ వ్యూహా త్మక సమావేశంలో ఏఐసీసీ సెక్రెటరీ, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అగ్రనేత ప్రియాంకగాంధీ అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యే యంగా ప్రవేశపెట్టిన యూత్ డిక్లరేషన్, రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని నియోజ కవర్గాల్లో గెలుపే లక్ష్యంగా చర్చ సాగినట్లుగా తెలిసింది.

రెడ్‌క్రాస్ ఆర్గనైజేషన్ పాలకమండలి నియామకానికి నోటిఫికేషన్ జారీ

జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిఅప్పయ్య


నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో రెడ్ క్రాస్ ఆర్గనైజేషన్ పాలకమండలి సభ్యుల నియాకము కొరకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్ డాక్టర్ అప్పయ్య తెలిపారు. ములుగు జిల్లా ఏర్పడిన తర్వాత తాత్కాలికంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కన్వీనర్ గా, జిల్లా కలెక్టర్ ప్రెసిడెంట్,ౌక ప్ర సాద్ స్టేట్‌మెంబర్‌గా, కొనసాగుతూ 170 మందిని రెడ్ క్రాస్ సభ్యులుగా చేర్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఎలక్షన్ నోటిఫికేషన్ 14మంది సభ్యులను, చైర్మన్, వైస్ చైర్మన్, ట్రెజరర్,స్టేట్ మెంబర్ కన్వీనర్, ఎంసి మెంబర్స్ 10 ను ఎన్ను కొనుటకు మంగళవారం ఎలక్షన్ ఆఫీసర్, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ములుగు ఆమో దంతో రెడ్‌క్రాస్ కన్వీనర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ములుగు జారీ చేశారు.రెడ్‌క్రాస్ మెం బర్స్ సభ్యుల లిస్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ములుగు ఆఫీస్‌లో నోటీస్ బోర్డుపై ఉంచబ డినదని అయన తెలిపారు.

4,5, తరగతులకు రాష్ట్ర క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు వయోపరిమితి సవరణ

నవతెలగాణ-ములుగు

జిల్లా యువజన క్రీడా కార్యాలయం నుండి ఈ 25 న వివిధ దినపత్రికల్లో ప్రచురించిన రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ 4, 5 వ తరగతి ప్రవేశాలకు, వయోపరిమితి సవరించబడినదిగా గమనించగలరని జిల్లా యువజన క్రీడల అధికారి పివిఆర్ చారి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4 వ తరగతిలో ప్రవేశం కొరకు 01 సెప్టెంబర్ 2014 నుండి 31 ఆగస్టు 2015 మధ్య జన్మించిన వారు అర్హులని, 5 వ తరగతిలో ప్రవేశం కొరకు 01 సెప్టెంబర్ 2013 నుండి 31 ఆగస్టు 2014 మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తిగలవారు మీ మండల విద్యాధికారి (ఎంఈఓ) నిర్వహించే ప్రవేశ పరీక్షలో మెరిట్ సాధించి, జిల్లా స్థాయిలో డివైఎస్ఓ కార్యాలయం వారు జులై 12న గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ములుగు గ్రౌండ్లో నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరు కాగలరని తెలిపారు. జిల్లా స్థాయిలో మెరిట్ సాధించిన బాల,బాలికలు రాష్ట్రస్థాయి ఎంపికలో పాల్గొ నవలసి ఉంటుందని డివైఎస్ఓ పివిఆర్ చారి తెలిపారు. పూర్తి వివరాలకు 8919274960/7330326241 సంప్రదించాలని ఆయన కోరారు.



జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన సానికొమ్ము శ్రీనివాస్‌రెడ్డి అనారోగ్య కారణాలచే మంగళవారం మృతి చెందగా విషయం తెలిసిన జడ్పీ ఛైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అక్కడికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీసెల్ అధ్యక్షునికి పితృ వియోగం కలగడంతో ఆయన స్వగ్రామమైన ములుగు మండలంలోని కాసిందేవిపేట గ్రామంలోని వారి స్వగహంలో వారి కుటుంబ సభ్యులను జడ్పీ చైర్మన్ బడే.నాగజ్యోతి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ములుగు జిల్లా కేంద్రం లోని గడిగడ్డ లోని పాముకుంట్ల స్వామి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను వారి స్వగహంలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు హజార్, అక్రం, స్వరూప స్థానిక ఎంపీటీసీ రాజ్యలక్ష్మి- రమేష్, బీఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షులు జోసఫ్ రెడ్డి, పెట్టం మల్లికార్జున్, శ్యామల నాయక్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గౌడ సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా శ్రీపతి ప్రభాకర్‌గౌడ్

నవతెలంగాణ-గణపురం





తెలంగాణ గౌడ సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షునిగా శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్ లోని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ గౌడ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ రావు గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల అభివద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న శ్రీపతి ప్రభాకర్ గౌడ్ సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో గౌడ కులస్తులు తాటి చెట్టు మీద నుండి పడి ఎందరికో గాయాలు కాగా మరికొందరు ప్రమాదవశాత్తు మతి చెందారన్నారు. ఆ కుటుంబాలను ప్రభాకర్ గౌడ్ ఓదార్చి ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయాన్ని తమ సహకారంతో ఇప్పించాడన్నారు. గణపురం మండలం చెల్పూర్ శివారు దుబ్బ పల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ గౌడ్ సింగరేణిలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ గౌడ కులస్తుల కోసం అహర్నిశలు కష్టపడుతున్నాడన్నారు. శ్రీపతి ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్థులను ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో అభివద్ధి చెందే విదంగా కషి చేస్తానన్నారు. అందరి సహకారం తో రాజకీయ పార్టీ లకు అతీతంగా జిల్లాలో ఉన్న దాదాపు 50. వేల మంది గౌడ కులస్తులను ఒకతాటి మీదికి తీసుకొని వచ్చే విదంగా ప్రయత్నం చేస్తానన్నారు. నా నియామకానికి సహకరించన గౌడ సంఘం పెద్దలు మొగుళ్ళ. అశోక్ గౌడ్, నాచగోని.రాజయ్య గౌడ్, బత్తిని కీర్తి లతా గౌడ్ గార్లకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పట్టాపురం ఏకాంతం గౌడ్, పల్లె వెంకట్ గౌడ్, శ్రీపతి.గోపిగౌడ్, మామిండ్ల శ్రీనివాస్ గౌడ్, గడ్డం రామచందర్ గౌడ్. దోనికెల.నవీన్ గౌడ్, అనిల్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

ఎంఆర్‌పీఎస్ మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్

నవతెలంగాణ-మహదేవపూర్

మండలాల్లో ఇష్టారాజ్యాంగ ప్రైవేట్ స్కూల్‌లో ఫీజులు పెంచుతూ నిలువు దోపిడీ చేస్తున్నారని చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పియస్ మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ కోరారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో అధ్యాపకులు లేక ఎటు తోచని స్థితిలో తల్లిదండ్రులు ఉన్నారని అన్నారు. ఇలాంటి తరుణంలో ప్రభుత్వం విద్య హక్కు చట్టాన్ని అమలు చేయక, పేదలపై పెను భారాన్ని మోపుతుందని అన్నారు. కేజీ టూ పీజీ ఎక్కడని విమర్శించారు. ప్రైవేట్ స్కూల్ దోపిడీకీ గురై చదివించ స్థితిలో తల్లిదండ్రులు లేరని అన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి అదిక ఫీజుల నియంత్రణ చేపట్టాలన్నారు. లేదంటే పేదలకు మాత్రం విద్యని కొనలేని పరిస్తితి ఉందన్నారు. విద్య శాక అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

సూరారం గ్రామంలో అధికారుల పర్యటన

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని అంబటిపెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి సూరారం గ్రామంలో మంగళవారం అధికారులు పర్యటించారు. ప్రజల స్థితిగతులు తెలుసుకొని అనారోగ్యంతో బాధపడేవారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక రోగాలతో ఉన్న వారు క్రమం తప్పకుండ మందులు వాడాలని సూచించారు. మూడు రోజులుగా కురుస్తున వర్షాలకు గ్రామములోని వీధులలో నిలిచి ఉన్న నీటిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఇండ్లల్లో ఉన్న కుండలు, గోళాలు,డ్రమ్ములు, నీటి సంపులు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వారంలో ఒకసారి నీటిగా కడిగి ఆరబెట్టుకొని నీళ్ల పట్టుకొవాలన్నారు. అలాగే ప్లాస్టిక్ డబ్బాలు,కొబ్బరి చిప్పలు, సిసాలు,టైర్లు లాంటి వ్యర్థాలను ఇంటి పరసరాలలో ఉంచకూడదని అన్నారు. గ్రామ పంచాయతీబ వాహనం వచ్చినప్పుడు అందులోనే చెత్తవేయాలని సూచించారు. అనంతరం వారి ఇండ్లల్లో ఉన్న కుండలు, డ్రమ్ములను గోళాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. లార్వా ఉన్న నీటిని పారబోయించి డ్రై డే చేసి, ప్రస్తుత వార్షా కాలంలో పాటించాల్సిన జాగ్రతలను వివరించారు. వ్యక్తి గత పరిశుభ్రత, పరసరాల పరిశు భ్రత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ మాశూక్ అలీ, హెచ్ఎ సత్యనారాయణ, ఏఎన్ఎంలు కనక దుర్గ, యం శైలజ, ఆశాలు శ్రీదేవి, సారక్క పాల్గొన్నారు.

భవనాలను రెండు మాసాల్లో పూర్తి చేయాలి

నవతెలంగాణ -మహాముత్తారం



నూతనంగా మంజూరైన పంచాయతీ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ శంకర్ నాయక్, అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద నూతనంగా మంజూరైన కొర్లకుంట, వజినేపల్లి, పోలారం, మహబూబ్ పల్లి, నిమ్మగూడెం, సింగంపల్లి, స్తంభంపల్లి పీకే, సింగారం, ఒక పంచాయతీ భవనానికి రూ.20 లక్షల చొప్పున మంజూరయ్యయని అన్నారు. ఈ భవనాలు రెండు మాసాల్లో పూర్తి చసేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఏఈ, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వ్యూహాత్మక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మహదేవపూర్



న్యూఢిల్లీ ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ, జనరల్ సెక్రెటరీ వేణుగోపాల్ , ఏఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జీ మానిక్‌రావు థాక్రే తో కలిసి మంగళవారం తెలంగాణ కాంగ్రెస్ వ్యూహాత్మక సమావేశంలో ఏఐసీసీ సెక్రెటరీ ,మాజి మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు, తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మంథని నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.